


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 173, పేజీలు - 08
గురువారం, డిసెంబర్ 4, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




# రైజింగ్ సమ్మిట్‌కు రండి

## ప్రధాని మోదీకి సీఎం రేవంత్ ఆహ్వానం



న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని మోడీని ప్రత్యేకంగా ఆహ్వానించారు. పార్లమెంట్లో ప్రధానితో జరిగిన ఈ భేటీలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను సీఎం ప్రధానికి అందించారు. కేంద్ర ప్రభుత్వం ఎంచుకున్న వికసిత్ భారత్ 2047

2లో..

# పంచ సూత్రాలతో ఆదాయం పెంపు

## - రైతన్నా మీ కోసం కార్యక్రమంలో చంద్రబాబు భరోసా

- అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించిన సీఎం
- సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రోడ్లపై గుంతలు ఉండవని వెల్లడి
- ఏపీ వ్యవసాయ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తూర్పు గోదావరి జిల్లా, నల్లజర్లలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొని వారి నుంచి సాగు వివరాలను తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి, రైతు ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందు కోసం పంచసూత్రాలను అమలు చేస్తున్నామని, ప్రతి రైతు వీటిని ఆచరించి లబ్ధి పొందాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ విధానాలతో రైతులందరూ ఇబ్బందులు పడ్డారు. రెవెన్యూలో జరిగిన అవకతవకలపై మరింత ఫోకస్ పెడుతున్నాను. జగన్ మోహన్ రెడ్డి చేసిన ల్యాండ్ గోల్మాల్ ను సరి చేసేందుకే ఎక్కువ సమయం పెడుతున్నాను. గత పాలకులు భూముల విషయంలో చాలా దౌర్జన్యాలు చేశారు. తాము కోరుకున్న భూములు ఇవ్వకుంటే వాటిని 22-ఏ లో పెట్టేశారు. వీటన్నింటినీ సరి చేసేలా

2లో..

### వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే

# ఆ దేశాలే నష్టపోతాయి

## - జైశంకర్ తీవ్ర హెచ్చరిక




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పశ్చిమ దేశాలలోని వలస వ్యతిరేక విధానాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆయా దేశాల సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందని, వారే నష్టపోతారని హెచ్చరించారు. చాలా

2లో..

### ప్రజాధనంతో చేస్తున్నది

# పంచాయతీ ఎన్నికల ప్రచారమే

- రేవంత్ పై కవిత ఆరోపణలు
- ఎన్నికల సంఘానికి ఫిర్యాదు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రజాధనంతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఎన్నికల కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నా సీఎం టూర్ షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి మేము అభ్యంతరం చెబుతున్నామని అర్బన్ ఏరియాల్లో ప్రజాధనంతో మీటింగ్ పెట్టి సర్పంచ్ ఎన్నికల్లో సీఎం ఓట్లు అడిగే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ టూర్ మీద ఆంక్షలు పెట్టాలి. లేదంటే నిలిపివేయాలని మొదటి రోజే మేము డిమాండ్ చేశామని ఎన్నికల కమిషన్ కు లేఖ కూడా రాశామన్నారు. ఆ సందర్భంగా ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి సూచిస్తామని ఈసీ అధికారులు మాకు చెప్పారు. కానీ సీఎం మాట్లాడిన మాటలు కచ్చితంగా మొరల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించే విధంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల కాపీలను మేము ఈసీకి అందజేశామని గతంలో సర్పంచ్ ఎన్నికల సమయంలో రాష్ట్రం మొత్తం ఎలక్షన్ కోడ్ ఉండేదన్నారు. కానీ ఆ తర్వాత మున్సిపాలిటీ పరిధిలో కోడ్ లేకుండా మినహాయింపు తెచ్చారని ఈ లూప్ హోల్స్ అడ్వంటేజ్ గా చేసుకొని సీఎం ప్రయోజనం పొందాలని చూస్తున్నారని

2లో..

# రెండు టర్మ్‌లు నేనే సీఎం

## - బీజేపీది ఉద్దేశపూర్వక వివాదమేనన్న సీఎం రేవంత్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తాను రెండు టర్మ్‌లు సీఎంగా ఉంటానని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకరించాలని కోరుతూ, గుజరాత్ సీఎంగా మోదీ ఉన్నప్పుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఎలా సహాయం చేశారో ఇప్పుడూ అలాగే చేయాలని విజ్ఞప్తి చేసినట్లుగా చెప్పారు. దేవుళ్లపై తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని అన్నారు. డీసీసీ అధ్యక్షుల సమావేశంలో పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉండటం సహజమేనని చెప్పే ప్రయత్నం చేశానని తెలిపారు. దేవుళ్లను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను అనవసర వివాదం చేస్తున్నారని రేవంత్ అన్నారు. డీసీసీ అధ్యక్షుల నియామకాలు, చిన్న వయసు వారికి అవకాశం కల్పించడంతో వారికి పార్టీ పరిస్థితుల గురించి చెప్పానన్నారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉండడం సహజం. ఒకరు వెంకటేశ్వరుడిని పూజిస్తారు,

2లో..

# పవన్ కళ్యాణ్‌పై షర్మిల సంచలన వ్యాఖ్యలు

- ఆ మాటలు వెనక్కి తీసుకోవాల్సిందేనని డిమాండ్
- అన్నదమ్ముల్లా ఉంటున్న రాష్ట్రాల మధ్య వైషమ్యాలు సరికాదన్న షర్మిల
- తెలంగాణ వారి దిష్టి తగిలిందనడం బాధాకరమని వ్యాఖ్య



అమరావతి (ప్రశ్న న్యూస్) కోనసీమ పచ్చగా ఉంటుందని, తెలంగాణ నేతల దిష్టి తగిలిందని తల వాల్చేస్తున్న కొబ్బరి చెట్ల అంశంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై రాజకీయ దుమారం ఇంకా సాగుతోంది. ఇప్పుడు ఏపీ కాంగ్రెస్ నేతలు కూడా స్పందిస్తున్నారు. కోనసీమ కొబ్బరికి తెలంగాణ ప్రజల దిష్టి తగిలిందంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడటం బాధాకరమని షర్మిల తాజాగా ప్రకటన చేశారు. ఇలాంటి మాటలు ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చ గొట్టడమేనని స్పష్టం చేశారు. ఇది పవన్ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్నదమ్ముల్లాంటి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య మళ్ళీ ప్రాంతీయ విద్వేషాలను నింపొద్దని సలహా ఇచ్చారు. శంకరగుప్తం

2లో..

# ఒకే గొడుగు కిందకు ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ సేవలు

## - తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో రెండేళ్లలో రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలో ప్రజల సౌలభ్యం కోసం విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం డాక్టర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో పాత్రికేయుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకువచ్చే ఏడాది జనవరి నెలాఖరుకల్లా రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల సమాచారంతో కూడిన సింగిల్ పేజీ డిజిటలైజేషన్‌ను అందుబాలులోకి తీసుకువస్తామని ,ధరణి పోర్టల్ ద్వారా వచ్చిన యాప్‌ను పూర్తిగా తొలగిస్తామని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఎన్ఎసీ తగు కసరత్తు చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

### అక్రమార్కుల భరతం పడతాం

రాష్ట్రంలో నక్షాలు లేని 413 గ్రామాల్లో సరిహద్దుల, భూధార్ నెంబర్ల

2లో..

### తలాక్ తర్వాత కూడా

# బిడ్డను పోషించాల్సిందే

## - సుప్రీంకోర్టు సంచలన తీర్పు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తలాక్-ఎ-హసన్ పద్ధతిలో విడాకులు పొందిన ఓ ముస్లిం మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు బుధవారం సంచలన తీర్పు వెలువరించింది. ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం పిల్లల హక్కుల పరిరక్షణకు అనుకూలంగా

2లో..

### రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి

# క్షమాపణలు చెప్పాలి

## - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ హిందువులను, హిందూ దేవుళ్లను అవమానించడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవుళ్లను అవమానించేలా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలు గాయపరిచేలా

2లో..

# రాష్ట్రవ్యాప్తంగా "రింగు"లు

## - ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మాదిరిగా.. చుట్టూ మరో 2 రింగు రోడ్లు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 'తెలంగాణ రైజింగ్' లక్ష్యాన్ని చేరుకోవడానికి రాష్ట్రంలోని మూలమూలనా అభివృద్ధిని వేగవంతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఒక భారీ మౌలిక సదుపాయాల ప్రణాళికను సిద్ధం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 9న విడుదల చేయనున్న "తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌లో" ఈ సమగ్ర ప్రణాళిక వివరాలు ఉన్నాయి. గ్రామాలు, పట్టణాలు, జిల్లా కేంద్రాలను ఒకే నెట్‌వర్క్‌లో అనుసంధానించడం ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యం.

### రాష్ట్రవ్యాప్త కనెక్టివిటీ..

ఈ విజన్ డాక్యుమెంట్‌లో ఔటర్ రింగ్ రోడ్డు అండ్ రీజినల్ రింగ్ రోడ్డు మాదిరిగా మరో మూడు ప్రధాన రహదారి ప్రాజెక్టులు ప్రతిపాదించారు. ఇవి రాష్ట్ర భౌగోళిక రూపురేఖలను మార్చనున్నాయి. దీనిలో ఒకటి 770 కి.మీ 'ప్రజా వలయం'. ప్రస్తుతం ఉన్న రీజినల్ రింగ్ రోడ్

2లో..

# దద్దరిల్లిన దండకారణ్యం

- బస్తర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్
- 12 మంది మావోయిస్టుల మృతి
- కాల్పుల్లో ముగ్గురు డీఆర్‌జీ జవాన్లు మృతి



**బస్తర్ (ప్రశ్న న్యూస్)** ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. బీజాపూర్-దంతేవాడ అంతర్ జిల్లా సరిహద్దుల్లో జరిగిన ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) సిబ్బంది

2లో..

# తగ్గేదేలే అంటున్న మామా అల్లుళ్లు!

మహబూబ్‌నగర్, : సర్పంచి పదవి కోసం కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మామ, అల్లుడు పోటీపడుతుండటం మహబూబ్‌నగర్ మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. ఇద్దరిలో ఒకరిని పోటీ నుంచి తప్పించేందుకు ఎమ్మెల్యే మొదలు ద్వితీయ శ్రేణి నాయకులు చేస్తున్న ప్రయత్నాలు ఎంతకూ కొలిక్కి రావడం లేదు. ఎవరికి వారు తగ్గేదేలే! అంటుండటంతో గ్రామంలో ఉత్కంఠ నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. పోతన్‌పల్లి సర్పంచి స్థానం జనరల్ కేటగిరీకి కేటాయించడంతో కాంగ్రెస్ మద్దతుతో మాజీ సర్పంచి సింగిరెడ్డి మాధవరెడ్డి నామినేషన్ వేశారు. మరోపక్క మాధవరెడ్డి అల్లుడు (భార్య తమ్ముడి కొడుకు) కొడంపల్లి సంజీవరెడ్డి సైతం అదే పార్టీ మద్దతుతో నామినేషన్ దాఖలు చేశారు. ఇరు కుటుంబాలు ఏళ్ల నుంచి కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్నాయి.

# తల్లితో వివాహేతేర సంబంధం.. కూతురిపై అత్యాచారం!

వరంగల్ వెస్ట్, : మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి మహిళతో వివాహేతర సంబంధంతో పెట్టుకొని ఆమె కూతురిపై అత్యాచారం చేశాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కూతురు గర్భం దాల్చడంతో రహస్యంగా తల్లి అబార్షన్ చేయించింది. ఈ విషయమై వివాహిత కూతురు ఫిర్యాదు మేరకు తల్లితో పాటు అత్యాచారం చేసిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సర్పంచి పదవికి వేలం పాట

దేవరకద్ర, : పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో సర్పంచి పదవి కోసం వేలం పాటలు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని చెన్నిపాడు గ్రామ సర్పంచి స్థానం జనరల్ అభ్యర్థికి కేటాయించడంతో గ్రామ ఆంజనేయస్వామి ఆలయం వద్ద గ్రామస్థులు వేలం పాట నిర్వహించారు. చివరకు సంజన్న అనే వ్యక్తి రూ.28 లక్షలకు సర్పంచి పదవి స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు తెలిసింది. గ్రామాభివృద్ధి కోసమే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంజన్న కుమారుడు రత్నకుమార్ తెలిపారు.

# జాతీయోద్యమానికి గుర్తుగా జాతిపిత శిల్పం

వనపర్తి, : మదనాపురం మండల కేంద్రంలోని అభయాంజనేయస్వామి ఆలయాన్ని స్వాతంత్ర్యానికి పూర్వం నిర్మించారు. నాడు జాతీయోద్యమం కొనసాగుతున్న తరుణంలో ఇక్కడ వర్తక వ్యాపారులు (వైష్ణవులు) ఆలయ నిర్మాణం చేపట్టి 1944లో పూర్తి చేసినట్లు ప్రధాన అర్చకులు గోపాలకృష్ణ గోపిస్వామి తెలిపారు. నాటి జాతీయోద్యమానికి గుర్తుగా ఆలయ తూర్పు దిక్కు ఉన్న ఓ రాతి స్తంభంపై మహాత్మా గాంధీ విగ్రహాన్ని శిల్పంగా ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్యానికి పూర్వమే మదనాపురంలో వర్తక వ్యాపారులు అధిక సంఖ్యలో ఉండి క్రయవిక్రయాలు జరపడంతో వ్యాపారం పరంగా గ్రామం రెండో బొంబయిగా వెలుగొందిది.

# ఉద్యోగులు ప్రచారాల్లో పాల్గొంటే వేటే

కల్వకుర్తి,: గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ ప్రభుత్వ ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాల్సిందే. విద్య, వైద్య, ఆరోగ్యశాఖ, ఉపాధిహామీ, ఐకేపీ, ఆరోగ్యశ్రీ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, సీఆర్పీలు, రిసోర్స్‌పర్సన్‌లు, ప్రభుత్వ శాఖలో ఒప్పంద పద్ధతిన పనిచేసే వారందరికీ ఎన్నికల నియమావళి వర్తిస్తుంది. వారంతా ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి. వారు ఓటుహక్కును సాధారణ ఓటరు మాదిరిగా వినియోగించుకోవచ్చు. కానీ సాధారణ ప్రజానీకం మాదిరిగా ఏపార్టీకి గానీ, అభ్యర్థికి గానీ అనుకూలంగా ప్రచారం చేయకూడదు. నచ్చిన వ్యక్తికి ఓటు వేసుకోవచ్చు. కానీ నచ్చిన పార్టీకి గానీ, వ్యక్తి వెంట ప్రచారంలోగానీ, సభలు, సమావేశాలు, విందులు, వినోదాల్లోగానీ పాల్గొంటే వేటు పడుతుంది.

## రాళ్లవాగుతండా సర్పంచ్ అభ్యర్థిగా

# శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు



మిర్యాలగూడ, : మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలంలోని రాళ్లవాగు తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ధీరావత్ శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ పత్రాలను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎంఎల్‌సి శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులకు సమర్పించారు. పార్టీ కోసం కాకుండా ప్రజల కోసం, పదవి కోసం కాకుండా సేవ కోసం పనిచేస్తానని సర్పంచ్ అభ్యర్థి శంకర్ నాయక్ తెలిపారు.

# దివ్యాంగుల హక్కులు, సమాన అవకాశాలపై అవగాహన



దేవరకొండ, : కొండమల్లేపల్లి మండలంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా, మండల విద్యాధికారి ఆర్. నాగేశ్వరరావు దివ్యాంగుల రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో ప్రోత్సాహం, హక్కుల రక్షణ, సమాన అవకాశాల కల్పన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. వైకల్యాలతో జీవించే వ్యక్తుల ఎదుగుదల, సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు, అందరికీ మధ్యాహ్న భోజనం అందించారు.

# పుష్కరిణిలో మునిగి బాలుడి మృతి

మునుగోడు, : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కొండకింద పుష్కరిణిలో మునిగి ఓ బాలుడు మృతి చెందాడు.

మృతి చెందిన బాలుడిని యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని యాదగిరిపల్లికి చెందిన సంతోష్ (10)గా పోలీసులు గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అక్కడ ఏకగ్రీవం.. లాంఛనమే!

నల్లగొండ, : పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికల ప్రక్రియ చేపడుతుండగా ఇప్పటికే తొలి విడత నామినేషన్లు వేయడం, పరిశీలన వంటివి ముగిశాయి. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని ఎనిమిది మండలాల్లో బుధవారం నామినేషన్ల ఉపసంహరణ చేపట్టనున్నారు. సోమ, మంగళవారాల్లో నామినేషన్ల పరిశీలన చేపట్టారు. సర్పంచి, వార్డు స్థానాలకు స్వీకరించిన పలు నామినేషన్లను పరిశీలించిన ఎన్నికల అధికారులు పలు కారణాలతో కొన్నింటిని తిరస్కరించారు. అందులో ఎక్కువగా అభ్యర్థి ఒక్కరే రెండు నామినేషన్ సెట్లు వేయడంతో ఒకదానిని అనుమతించి, మరో దానిని తిరస్కరించారు. అంతేకాకుండా రిజర్వేషన్ల ప్రకారం వేయాల్సి ఉండగా కొందరు స్త్రీలకు కేటాయించిన రిజర్వేషన్ చోట పురుషులు, పురుషులకు కేటాయించిన చోట స్త్రీలు నామినేషన్లు వేశారు. పలువురు నామినేషన్ల పత్రాలను సరైన క్రమంలో పూరించకపోవడంతో తిరస్కరణకు గురయ్యాయి.

## యాదాద్రి జిల్లా రాజాపేట గురుకులంలో

# ర్యాగింగ్ కలకలం

నకిరేకల్, : యాదాద్రి జిల్లా రాజాపేట మండలం సాంఘిక సంక్షేమ గురుకులంలో ర్యాగింగ్ కలకలం సృష్టించింది. సెల్‌ఫోన్ వీడియో ద్వారా ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అర్ధరాత్రి పదో తరగతి విద్యార్థి కౌశిక్‌పై 20 మంది ఇంటర్ విద్యార్థులు దాడి చేశారు. అడ్డువచ్చిన మరో ఐదుగురిపై కూడా కర్రలతో దాడిచేసినట్లు జూనియర్ విద్యార్థులు తెలిపారు. సీనియర్ల దాడిలో పలువురు విద్యార్థులకు తీవ్రగాయాలు కాగా, ఆసుపత్రికి తరలించారు. సీనియర్ విద్యార్థుల దాడిని సెల్‌ఫోన్‌లో తోటి విద్యార్థులు చిత్రీకరించారు. ఘటన వీడియోను బాధిత తల్లిదండ్రులు చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

బోధన్, : మండలంలోని పెగడపల్లి పరిధి జాతీయ రహదారిపై రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని గ్రామానికి చెందిన దేవ్‌రావు (28) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# ఒత్తిడితో ఆరోగ్యం చిత్తు



నిజామాబాద్ అర్బన్, : ఉరుకుల పరుగుల జీవనం, ఒత్తిడి అనేక మంది ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. చిన్న వయసులోనే రక్తపోటు, మధుమేహం బారిన పడుతున్నారు. జీవనశైలి వ్యాధులతో సతమతమవుతున్నారు. శారీరక వ్యాయామం లేకపోవడంతో బరువు పెరిగిపోతున్నారు. ఇది ఊబకాయానికి దారి తీస్తోంది. తద్వారా ఇతర అనారోగ్య సమస్యలు తోడవుతున్నాయి. కామారెడ్డి జిల్లాలో గత నెలాఖరు వరకు అసాంక్రమిక వ్యాధుల(ఎన్‌సీడీ) సర్వే 99 శాతం పూర్తయింది. ఇందులో 18.83 శాతం మంది రక్తపోటు, 11.56 మంది మధుమేహంతో బాధపడుతున్నట్లు తేలింది.


# వార్డు కొట్టాలి.. ఉపసర్పంచి పట్టాలి

నిజామాబాద్ రూరల్, : పంచాయతీ ఎన్నికలు అనగానే సర్పంచిగా పోటీచేసి గెలుపొందాలనే ఆలోచనతో ఆశావహులంతా ఉంటారు. వీరికి మద్దతిచ్చే పార్టీల వ్యూహం మాత్రం భిన్నంగా ఉంది. కేవలం సర్పంచి పదవిని గెలుచుకోవడంపైనే దృష్టి పెడితే రాజకీయంగా మారో ప్రతికూలతను ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని వారి ఆలోచన. అందుకే ఉప సర్పంచి పదవిని కైవసం చేసుకోవాలని రాజకీయ పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. దీంతో వార్డు సభ్యుల పదవులకు పోటీ తీవ్రంగా ఉంది.

# ఎల్బీనగర్ పీఎస్‌లో గుండెపోటుతో ఎస్సై మృతి

ఎల్‌బినగర్, : ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సంజయ్ సావంత్ (58) గుండెపోటుతో మృతిచెందారు. పంచాయతీ ఎన్నికల విధులకు వెళ్లాల్సి ఉండటంతో రాత్రి పీఎస్‌లోనే ఆయన నిద్రించారు. ఈ క్రమంలో ఎస్సైకు గుండెపోటు రావడంతో చనిపోయారు. నాచారంలో నివాసముండే సంజయ్ సావంత్.. నేడు అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఎన్నికల విధులకు వెళ్లాల్సి ఉంది. ఎస్సై మృతితో కుటుంబసభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# చాంద్రాయణగుట్టలో కలకలం.. ఆటోలో రెండు మృతదేహాలు!



చాంద్రాయణగుట్ట, : నగరంలోని చాంద్రాయణగుట్టలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదస్థితిలో మృతిచెందడం కలకలం రేపింది. రోమన్ హోటల్ ఎదురుగా ఉన్న ఓ ఆటోలో ఇద్దరి మృతదేహాలను స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతులను జహంగీర్ (24), ఇర్ఫాన్ (25)గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అధిక మోతాదులో డ్రగ్స్ తీసుకోవడంతోనే వారు మృతిచెందినట్లు భావిస్తున్నారు. ఘటనాస్థలంలో క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించింది. అక్కడ మూడు సిరంజీలు లభ్యమయ్యాయి. మరో వ్యక్తి పరారైనట్లు సమాచారం. ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# పట్టాలపై వార్డు అభ్యర్థి మృతదేహం

షాద్‌నగర్, : వార్డు స్థానానికి పోటీలో ఉన్న యువకుడు అనుమానాస్పద స్థితిలో రైలుపట్టాల వద్ద శవమై కనిపించాడు. ఈ ఘటన షాద్‌నగర్ శివారులోని అన్నారం వైజంక్షన్ సమీపంలో రాత్రి వెలుగు చూసింది. ఫరూక్‌నగర్ మండలం కంసాన్‌పల్లిలోని 4వ వార్డుకు సభ్యుడిగా నామపత్రం వేసిన శేఖర్(25) కొద్ది రోజులుగా ఉపసంహరణ నిమిత్తం ప్రత్యర్థుల నుంచి ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు. అతని మరణవార్త తెలియడంతో గ్రామస్థులు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. భాజపా మద్దతుతో ఇతను రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.

# ఫ్లాట్ విస్తీర్ణం ఆధారంగానే నిర్వహణ ఛార్జీలుండాలి

నాంపల్లి, : అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు అందరి నుంచి ఒకేలా నిర్వహణ (మెయింటెనెన్స్) ఛార్జీలు వసూలు చేయడం నిబంధనలకు విరుద్ధమని, విస్తీర్ణాన్ని పరిగణనలోకి తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ పేర్కొంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏఎస్‌రావునగర్‌కు చెందిన ఎ.ఎల్.నర్సింహారావు దాఖలు చేసిన ఫిర్యాదును విచారించిన కమిషన్ ఈ మేరకు తీర్పు వెలువరించింది. ఫిర్యాదీకి రూ.10 వేలు పరిహారం, రూ.5 వేలు కేసు ఖర్చులు, 45 రోజుల్లో చెల్లించాలని సాకేత్ ప్రణామ్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్‌ను ఆదేశించింది. తీర్పు అమలులో జాప్యం జరిగితే మరో రూ.10వేలు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఫిర్యాదీదారు కాప్రాలోని సాకేత్ ప్రణామ్‌లో నివసిస్తున్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ

ఖైరతాబాద్, : తెలుగు రాష్ట్రాల్లో నమోదైన పలు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ విచారించారు. జాతీయ ఎస్సీ కమిషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ దిల్‌ఖుషా అతిథి గృహంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన పలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఘటనలపై విచారణ చేపట్టారు. కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేశ్ మరణంపై గల అనుమానాలను మృతుడి తల్లి లలిత కమిషన్‌కు వివరించారు. శ్రీకాకుళం ఐఐఐటీ దళిత విద్యార్థి సృజన్ మరణం, సూర్యాపేట మాల బంటి హత్య, కూకట్‌పల్లిలో దారుణ హత్యకు గురైన చిన్నారి సహస్రలకు చెందిన కేసులను విచారించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని వివిధ జిల్లాల నుంచి హాజరైన అధికారులకు కమిషన్ సూచించింది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ సమీపంలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ హత్యపై సమగ్ర విచారణ జరిపించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ జాతీయ ఎస్సీ కమిషన్‌కు వినతిపత్రం అందజేశారు. విచారణలో జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# మరో మైలురాయికి చేరువలో హిట్ మ్యాన్..




ప్రత్యర్థి జట్లకు అరివీర భయంకర బ్యాట్స్‌మెన్ రోహిత్ శర్మ మరో మైలురాయికి చేరువయ్యాడు. ఇవాళ సౌతాఫ్రికాతో జరగబోయే రెండో వన్డేలో మరో 41 పరుగులు చేస్తే.. 20,000 అంతర్జాతీయ రన్స్ చేసిన ఆటగాళ్ల జాబితాలో నాల్గవ ఆటగాడిగా చరిత్ర పుటల్లోకి ఎక్కనున్నాడు. తన ఇంటర్నేషనల్ కెరీర్‌లో 503 మ్యాచ్‌లు ఆడిన హిట్‌మ్యాన్ కెరీర్ మొత్తంలో 19,959 పరుగులు చేశాడు. టెస్టులలో 67 మ్యాచ్‌లు ఆడి 4,301 పరుగులు, వన్డేల్లో 11,427, టీ20ల్లో 4,231 పరుగులు చేశాడు. అందులో 50 సెంచరీలు, 110 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2025లో 12 వన్డేలు ఆడిన రోహిత్ 51 సగటుతో 561 పరుగులు చేశాడు. అందులో 2 సెంచరీలు, 3 అర్ధ శతకాలు ఉన్నాయి. కాగా, రోహిత్ ఈ మైలురాయిని ఈరోజు సౌతాఫ్రికాతో రాయ్‌పూర్ వేదికగా జరగబోయే రెండో వన్డేలోనే అందుకునే అవకాశం ఉంది. ఇప్పటికే మొదటి వన్డేలో హిట్‌మ్యాన్ 51 బంతుల్లో 57 పరుగులు చేసిన విషయం తెలిసిందే. 20 వేల ఇంటర్నేషనల్ రన్స్ క్లబ్‌లో 34,357 పరుగులతో సచిన్ టెండూల్కర్ ఫస్ట్ ప్లేస్‌లో ఉండగా.. రెండో స్థానంలో 27,808 పరుగులతో విరాట్ కోహ్లీ, 24,064 పరుగులతో మూడో స్థానంలో రాహుల్ ద్రావిడ్ ఉన్నారు.

## ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో

# ఆకస్మికంగా మృతి చెందిన స్మిత్



ఇంగ్లండ్ క్రికెట్ జట్టు మాజీ దిగ్గజ బ్యాటర్ రాబిన్ స్మిత్ కన్నుమూశాడు. ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో ఉన్న తన అపార్ట్‌మెంట్‌లో సోమవారం ఆయన ఆకస్మికంగా మరణించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఫాస్ట్ బౌలింగ్‌ను అత్యంత సమర్థంగా ఎదుర్కొనే కొద్దిమంది ఇంగ్లండ్ ఆటగాళ్లలో ఒకరిగా రాబిన్ స్మిత్ కు పేరుంది. అభిమానులు అతడిని ముద్దుగా 'ది జడ్జ్' అని పిలుచుకుంటారు.దక్షిణాఫ్రికాలో జన్మించిన రాబిన్ స్మిత్, ఇంగ్లండ్ తరఫున 62 టెస్టులు, 71 వన్డే మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించాడు. టెస్టుల్లో 43.67 సగటుతో 9 సెంచరీలు సహా 4,236 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మొత్తం 6,500కు పైగా పరుగులు సాధించాడు. 1992 ప్రపంచకప్ ఫైనల్ చేరిన ఇంగ్లండ్ జట్టులో స్మిత్ కీలక సభ్యుడు. దేశవాళీ క్రికెట్‌లో సుదీర్ఘకాలం హాంప్‌షైర్ కౌంటీకి ఆడి, 30,000కు పైగా పరుగులు సాధించాడు.రాబిన్ స్మిత్ మరణ వార్తను ఆయన కుటుంబం ఒక ప్రకటనలో ధృవీకరించింది. ఇది తమకు అత్యంత బాధాకరమైన సమయమని, తమ ప్రైవసీకి భంగం కలిగించవద్దని కోరింది. గతంలో రాబిన్ స్మిత్ మానసిక రుగ్మతలు, మద్యపానం వంటి సమస్యలతో పోరాడినప్పటికీ, వాటి ఆధారంగా మరణానికి గల కారణాలపై ఊహాగానాలు చేయవద్దని విజ్ఞప్తి చేసింది. పోస్ట్‌మార్టం తర్వాతే మరణానికి కారణం తెలుస్తుందని స్పష్టం చేసింది.స్మిత్ మృతి పట్ల ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు , హాంప్‌షైర్ కౌంటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన బౌలర్లను చిరునవ్వుతో ఎదుర్కొన్న ధైర్యశాలి రాబిన్ స్మిత్ అని ఈసీబీ ఛైర్మన్ రిచర్డ్ థాంప్సన్ కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని పలువురు మాజీ క్రికెటర్లు సంతాపం తెలుపుతున్నారు

# హ్యాట్రిక్ కొట్టిన భారత్.. హాకీ వరల్డ్ కప్‌లో క్వార్టర్స్‌కు



పురుషుల జూనియర్ హాకీ వరల్డ్ కప్‌లో భారత జట్టు అదరగొడుతోంది. ఏకపక్ష విజయాలతో దూకుడు మీద ఉన్న భారత్ హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. అంతేకాకుండా, క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. మంగళవారం జరిగిన చివరి గ్రూపు మ్యాచ్‌లో స్విట్జర్లాండ్‌పై 5–0 తేడాతో గెలిచింది. గత మ్యాచ్‌ల్లో చిలీ, ఒమన్‌పై గెలిచిన విషయం తెలిసిందే. స్విట్జర్లాండ్‌పై కూడా భారత్ అదే జోరు కొనసాగించింది. మన్‌మీత్, శారదానంద్ చెరో రెండు గోల్స్‌తో కీలకం పాత్ర పోషించారు. మన్‌మీత్ 2వ నిమిషంలోనే గోల్ చేసి జట్టుకు శుభారంభం అందించాడు. 11వ నిమిషంలో మరో గోల్ చేశాడు. కాసేపటికే 13వ నిమిషంలో శారదానంద్ గోల్ చేసి భారత్ ఆధిక్యం 3–0కు పెంచాడు. అనంతరం అర్ష్‌దీప్ చేసిన గోల్‌తో ఆధిక్యం 4–0కు వెళ్లడంతో మ్యాచ్‌పై పూర్తిగా పట్టుబిగించింది. మరోవైపు తీవ్ర ఒత్తిడిలోకి వెళ్లిన స్విట్జర్లాండ్ ప్రభావం చూపించలేకపోయింది. ఒక్క గోల్ కూడా చేయలేదు. మరో 6 నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా శారదానంద్ తన గోల్ చేయడంతో భారత్ చివరికి 5–0తో విజయం సాధించింది. ఈ నెల 5న జరిగే క్వార్టర్ ఫైనల్ పోరులో భారత.. బెల్జియంను ఎదుర్కోనుంది.

## సీఎం హోదాలో రేవంత్ రెడ్డి

# దేవుళ్ళపై వ్యంగ్య వ్యాఖ్యలు

**- పట్టణ బీజేపీ శాఖ ఆగ్రహం**



వేములవాడ (ప్రశ్న న్యూస్) హిందూ దేవుళ్లపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ వేములవాడ పట్టణ బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేత ప్రతాపరామకృష్ణ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి హిందూ దేవుళ్లను వ్యంగ్యంగా మాట్లాడటం అత్యంత అభ్యంతరకరమని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర ఎన్నికల సమయంలో దేవుళ్లపై ఒట్టు వేసిన కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చాక విశ్వాసాలను అవమానిస్తున్నారని దుయ్యబట్టారు. "ఇప్పుడు అదే దేవుళ్ల చుట్టూ 108 ప్రదక్షిణలు చేసినా చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం కాద"ని వ్యాఖ్యానించారు. దైవాన్ని అవహేళన చేసినందుకు కర్మ ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలతో పాటు

# చట్టపరమైన భరోసా

**- దివ్యాంగులకు అండగా అనేక చట్టాలు**

**- మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి : డి. నాగేశ్వర్ రావు**



మెట్ పల్లి (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా, మెట్ పల్లి సీనియర్ సివిల్ కోర్టు లో బుధవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వ పరంగా అనేక పథకాలు ఉండటంతో పాటు, న్యాయపరంగా కూడా పటిష్టమైన చట్టాలు అండగా ఉన్నాయని తెలిపారు. దివ్యాంగులు తమ హక్కుల పరిరక్షణ కోసం న్యాయ సహాయం అవసరమైతే, మండల లీగల్ సర్వీసెస్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, లోక్ ఆదాలత్ మెంబర్లు వద్దేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్ పాల్గొన్నారు. అలాగే వికలాంగుల సంఘం ప్రతినిధులు గుమ్మడి లక్ష్మి నర్సయ్య గౌడ్, జంబుక రాజయ్య, ఎర్రం నర్సయ్య, గొండ రాజేశ్వర్ తో పాటు బార్ సభ్యులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు జన్మ పవిత్రమైనది


**-టీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్**



మంథని,( ప్రశ్న న్యూస్) యేసుక్రీస్తు జన్మ అత్యంత పవిత్రమైనదని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు. బుధవారం మంథని మండలం సిరిపురం గ్రామ సెనగోగు ప్రార్ధన మందిరంలో మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఎంఎంయూపీఎఫ్) ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సంతోషం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సహ పంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాంపెల్లి దాస్, జాన్ పాల్, ఎంఎంయుపిఎఫ్ అధ్యక్షులు కలువల సామెల్, ప్రధాన కార్యదర్శి సుందిళ్ల అబ్రహం, ఉపాధ్యక్షులు ఆరుమల్ల ఎలీషా, సహాయ కార్యదర్శి అక్కపాక జోసెఫ్, కోశాధికారి మంథని మార్కు, కార్యనిర్వాహక సభ్యులు దూడ మహేష్, అజ్మీరా దయరాజు, నిట్టూరి సత్కీర్తి, బడికెల సాత్విక్, కన్నూరి కృపావరం, వడ్ల డేవిడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విలాసాగర్ గ్రామ సర్వతోముఖాభివృద్ధి దిశగా కృషి చేస్తా

**- విలాసాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి : ఏనుగుల కనుకయ్య**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,గ్రామ మాజీ సర్పంచ్,మాజీ సెజ్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల కనుకయ్య మంగళవారం ఘనంగా తన నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక గ్రామ ప్రజలు,శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో హాజరై మద్దతు తెలుపగా,విలాసాగర్ ఆర్ఓ కార్యాలయంలో ఆయన నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏనుగుల కనుకయ్య మాట్లాడుతూ, గతంలో గ్రామ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని మరోసారి మరింత బలంగా నిలుపుకుంటూ, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం సహకారంతో విలాసాగర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనతో పాటు,ప్రతి గడపకూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా పాలన సాగిస్తానన్నారు. గ్రామ అభివృద్ధికి తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని,ప్రజల ఆశీస్సులతో అత్యధిక మెజార్టీతో తనను సర్పంచ్‌గా గెలిపించాలని ఆయన విలాసాగర్ గ్రామ ప్రజలను వినమ్రంగా విజ్ఞప్తి చేశారు.

# నాగారం సర్పంచ్ ఏకగ్రీవం

# తోట గోపయ్యపల్లి సర్పంచ్ ఏకగ్రీవం..

**మైదుపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం..**

**మంత్రి శ్రీధర్ బాబు. సహకారముతో**

**గ్రామాల అభివృద్ధికి పాటు పడతాము .**

**ఏకగ్రీవం అయిన సర్పంచ్ లు..**







మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలంలో మూడు గ్రామపంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవం ఎన్నికయ్యారు. తోట గోపయ్య పల్లి, మైదుపల్లి ,నాగారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. తోట గోపయ్య పల్లి ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులుపోటీలో ఉన్నారు. అందులో ఇద్దరు అభ్యర్థులు మరో సర్పంచ్ అభ్యర్థి అయిన దొబ్బల రమేష్ ను సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో గ్రామపంచాయతి అయినా నాగారం జనరల్ మహిళ కావడంతో 7 గురు సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మిగతా ఆరుగురు సర్పంచ్ అభ్యర్థి అయిన బెల్లంకొండా శ్రీదేవి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దింతో గ్రామ సర్పంచ్ పదవి ఏకగ్రీవం అయ్యింది. అదే విధంగా మైదుపల్లి గ్రామపంచాయతీ అయిన మైదుపల్లి కూడా సర్పంచ్ కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇద్దరు పోటీలో ఉంటే పంతంగీ లక్ష్మణ్ ను మరో అభ్యర్థి మద్దతు తెలిపారు. దీంతో

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన

**అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ యాదగిరి, ధనరాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెపల్లెనా గులాభి జెండా రెపరెలాడుతుందని నర్సాపూర్ నియోజకవర్గ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం నాడు అప్పాజీపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఝాన్సీ యాదగిరి, సీనియర్ నాయకులు ధనరాజ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గులాభి కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన సునీత లక్ష్మారెడ్డి అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పార్టీలోనే పదేండ్ల కాలంలో రాష్ట్రం అభివృద్ధి దశలో ఉందన్నారు. పల్లె పల్లెనా ఆధినేత కేసీఆర్ నిధులతో అభివృద్ధి జరిగిందన్నారు. అభివృద్ధి అంటేనే బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్. పార్టీ వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్న ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా గ్రామీణ ప్రాంతాలకు అందలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయదుందుబి మోగిస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారంటీల పేరిట ప్రజలను బురిడి కొట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికి ఒక్క గ్యారంటీ కూడా సరిగా అమ్మలు కాలేదన్నారు. కాంగ్రెస్ ను నమ్మి మరోసారి మోసపోవద్దని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పాజీపల్లి ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు. కన్నెబోయిన ధనరాజ్. చలం యాదగిరి. చింతల రాములు. పిచ్చకుంట్ల నర్సింలు. సొసైటీ డైరెక్టర్. తిమ్మక్కపల్లి గోపాల్. చలం మల్లేశం. కన్నెబోయిన నర్సింలు. కన్నెబోయిన షేకులు. చింతల సిద్ధ రాములు. చింతల యాదగిరి. కనిబోయిన బిక్షపతి. పిచ్చకుంట్ల ఆగమయ్య. చింతకింది బిక్షపతి. చింతల భూమయ్య. చింతల బానయ్య. చలం షేకులు. పిచ్చకుంట్ల యాదగిరి. కన్నెబోయిన వేణు. చలం అజయ్.

## నేడు జిల్లా స్థాయి సైన్స్ పేర్ ,వైజ్ఞానిక ప్రదర్శన ను ప్రారంభించనున్న

# జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ఏర్పాట్లను పర్యవేక్షించిన**

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ఏర్పాట్లను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేసిన అదన కలెక్టర్ నగేష్ అనంతరం జిల్లా విద్యాధికారి విజయ %డ% మరియు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి పలు సూచనలు చేశారుడిసెంబర్ 4 నుండి 5 వ తేదీ వరకు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్ పైర్ అవార్డ్స్ ఎగ్జిబిషన్.. ఇప్పటి వరకే ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల విద్యార్థులు మాత్రమే హాజరు కావలెను (6 నుండి 10 వ తరగతి) అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు/ ప్రిన్సిపల్స్/SO లకు తెలియజేయునది రేపు స్థానిక వెస్లీ ఉన్నత పాఠశాల యందు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్ పైర్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి విజయ మరియు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రధాన అంశము: అభివృద్ధి చెందిన మరియు స్వయం సమృద్ధి భారతదేశం కొరకు శాస్త్ర సాంకేతిక రంగాలైన సైన్స్ ,టెక్నాలజీ, ఇంజనీరింగ్ & గణితంలిఉప అంశాలు:

1.సుస్థిర వ్యవసాయం

2.వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్స్ నకు ప్రత్యామ్నాయం

3. హరిత శక్తి (పునరుత్పాదక శక్తి),

4.అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు

5.వినోద భరితమైన గణిత నమూనాలు

6.ఆరోగ్యం మరియు పరిశుభ్రత

7.నీటి సంరక్షణ మరియు నిర్వహణ ... పైన తెలిపిన ప్రధానాంశమునకు అనుగుణంగా ఏడు ఉప అంశాలలో విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో పాల్గొన వచ్చును.

టీచర్ Exhibits నందు నూతన ఆవిష్కరణలతో కూడిన భోదనా అభ్యాసనా సామాగ్రిని ప్రదర్శించవచ్చును. B.Ed &.D.Ed ట్రయినీ విద్యార్థులు కూడా నూతన ఆవిష్కరణలతో కూడిన భోదనా అభ్యాసనా సామాగ్రిని ప్రదర్శించవచ్చును. వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా విద్యార్థులకు ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం అనే అంశం తో లిసెమినార్ కూడా నిర్వహించబడుతుందిజూనియర్ విభాగం (6,7 & 8 వ తరగతులు) గాను మరియు సీనియర్ విభాగం గాను (9,10,వ తరగతులు) పరిగణిస్తారు జిల్లా స్థాయి ఇన్స్ పైర్ ప్రదర్శన (2024-25) ను కూడా జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన తో పాటు నిర్వహించబడును. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు ఇప్పటివరకు సుమారు 400 ఎగ్జిబిట్స్, అదేవిధంగా గత సంవత్సరం జిల్లా లోని వివిధ పాఠశాలల 54 మంది ఇన్స్ పైర్ అవార్డ్ కు ఎంపికైన విద్యార్థులు వారి ప్రాజెక్టులను జిల్లా స్థాయి ఇన్స్పైర్ ప్రదర్శన లో పాల్గొనే విధంగా చూడగలరు వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు గైడ్ టీచర్లకు తెలియజేయునది.. ఏమనగా ఒక ప్రాజెక్టుకు ఒక విద్యార్థి మాత్రమే హాజరు కావలెను 4 తేదీన ఉదయం 8 గంటల నుండి రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుంది ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గారి చేతుల మీదుగా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించబడుతుందని జిల్లా విద్యాధికారి విజయ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తెలియజేశారు 5 తేదీన సాయంత్రం 4 గంటల నుండి విజేతలకు బహుమతులు అందజేయబడతాయని వైజ్ఞానిక ప్రదర్శనలో మొదటి స్థానం పొందిన వారు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు పాల్గొంటారని తెలియజేశారు. వీరితోపాటు వివిధ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు మరియు కన్వీనర్లు కో కన్వీనర్లు సభ్యులు ఉన్నారు.

# రెండేళ్ల ప్రజా సేవలో విశ్వాసాన్ని సంపాదించిన జన నేత ఆది శ్రీనివాస్

**- అభివృద్ధి- సంక్షేమం సమన్వయం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పనితీరు ప్రశంసనీయం**

**- కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే అభివృద్ధి- సంక్షేమం సాధ్యం**

**- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి**

**- తెలంగాణ రాష్ట్ర రజక సంఘం కన్వీనర్, పట్టణ కాంగ్రెస్ నేత : మైలారం రాము**



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రజక సంఘం పూర్వ కన్వీనర్, పట్టణ కాంగ్రెస్ నేత మైలారం రాము శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు వేగం,సంక్షేమ కార్యక్రమాల్లో స్పష్టత,సమన్వయం ఆది శ్రీనివాస్ ప్రత్యేకతగా నిలిచిందన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి, పట్టణ రోడ్డు విస్తరణ,బ్రిడ్జీ నిర్మాణ పనులు,మౌళిక వసతుల కల్పనతో పాటు సీఎం సహాయ నిధి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు భరోసా కలిగించారని తెలిపారు. కుల, మత, రాజకీయ భేదాలు లేకుండా ప్రజలతో మమేకమై పని చేస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న జన నేతగా ఆది శ్రీనివాస్ నిలిచారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధితో వేములవాడను ముందుకు నడిపించాలని ఆకాంక్షించి,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, జరుగనున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మైలారం రాము నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానించిన

# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



మంథని ( ప్రశ్న న్యూస్) సీఎం, డిప్యూటీ సీఎం తో కలిసి కేంద్ర మంత్రులను తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానించిన ఎంపీ గడ్డం వంశీకృఎంపీ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు తెలంగాణకు చెందిన ఇతర ఎంపీలతో కలిసి నేడు న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్‌లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రైల్వే, ఐటీ & సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, గృహనిర్మాణ & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ గారిని విడివిడిగా కలిసి, డిసెంబర్ 8- 9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కు హాజరు కావాల్సిందిగా ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా సమ్మిట్‌లో ఆవిష్కరించనున్న "తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్", రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడి అవకాశాలు, కొత్త పరిశ్రమల విస్తరణ భవిష్యత్ ప్రాధాన్యత అంశాలపై చర్చ జరిగింది. ఈ గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ అభివృద్ధికి ప్రధాన మైలురాయిగా నిలుస్తుందని, రాష్ట్ర భవిష్యత్ ప్రగతికి కేంద్ర- రాష్ట్ర సమన్వయం అత్యంత కీలకమని ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు.

## ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్,
# ఆయా పోస్టులు భర్తీ చేయాలి

### పెండింగ్లో ఉన్న10 నెలల అంగన్వాడి సెంటర్ రెంట్లు చెల్లించాలి



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** అంగన్వాడి టీచరు, హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని అల్వాల్ ప్రాజెక్ట్ సి. డి. పి. ఓ కు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ ప్రతినిధులు బి శోభారాణి పి శివరాణి మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్, హెల్పర్ పోస్టు భర్తీ చేయాలని కోరారు. ఈ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల అంగన్వాడీ టీచర్లు ఆయాలపై పని భారం ఎక్కువవుతుందని. టీచర్ లేని స్కూల్లలో వేరే టీచర్ కి ఇంచార్జ్ ఇవ్వడం వలన ఆ టీచర్, ఆ స్కూల్ ఆయాకు పని భారం ఎక్కువవుతుందని తెలిపారు. ఆయా లేని స్కూల్ లో ఆ టీచర్ కి పని భారం ఎక్కువ అవుతుందని, వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయవలసిందిగా డిమాండ్ చేశారు.అంగన్వాడి స్కూల్ లకు సప్లై చేస్తున్న సరుకులు స్కూల్ టైమింగ్స్ లో కాకుండా రాత్రి 7, 8 గంటలకు రావడం జరుగుతుంది. దీనివలన వర్కర్లకు ఇబ్బంది అవుతుందని, కాబట్టి సరుకులను స్కూల్ టైమింగ్స్ లో మాత్రమే సప్లై చేయాలని కోరారు. వాహనదారులు అంగన్వాడీ కార్యకర్తలతో దురుసుగా మాట్లాడుతున్నారని, కలెక్టర్ సప్ల చేస్తున్న వాహనదారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు .జిల్లాలో ఉన్న అంగన్వాడి సెంటర్లకు గత 8 నెలలు అన్వాడి సెంటర్ రెంట్లు బకాయి ఉన్నాయని, రూమ్ రెంట్ కట్టడం కోసం టీచర్స్ నానా ఇబ్బందులు పడుతున్నారని,అంగన్వాడి అద్దెకిచ్చిన యజమానులు ఖాళీ చేయమని హెచ్చరిస్తున్నారని తెలిపారు.వెంటనే బకాయి ఉన్న రూమ్ రెంట్లు ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఈ సమస్య ల వెంటనే పరిష్కరించకపోతే పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# గ్రామీణ ప్రాంతాల్లోకి ఉద్యమం

- సీఎంకు 10 వేల పోస్ట్ కార్డులు పంపిస్తాం
- నెల్లూరులో కలిపేంత వరకూ పోరాటం
- జేపీసీ సెంట్రల్ కమిటీ కన్వీనర్ దశరథ రామిరెడ్డి
- గూడూరు రోటరీ భవన్ లో జేపీసీ సభ్యుల సమావేశం.



**గూడూరు ( ప్రశ్న న్యూస్)** గూడూరు పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాలకు ఉద్యమాన్ని తీసుకెళుతామని గూడూరు జిల్లా సాధన సమితి జేఏసీ సెంట్రల్ కమిటీ కన్వీనర్ బీ. దశరథ రామిరెడ్డి అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని రోటరీ భవన్లో జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 20 రోజుల కార్యాచరణను రూపొందించారు. బుధవారం సాయంత్రం పోస్టు కార్డుల ఉద్యమాన్ని ముత్యాలపేట సెంటర్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గం నుండి ప్రతి ఒక్కరి సహకారంతో ముఖ్యమంత్రి కార్యాలయానికి 10 వేల పోస్టు కార్డులు పంపించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా అధికారుల అనుమతితో గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో శాంతియుత నిరాహార దీక్షకు శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. ఆ శిబిరంలో ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ క్లబ్ లు, ఆర్టీసీ యూనియన్లు, ఉపాధ్యాయ సంఘాలు, దళిత, మైనారిటీ, బీసీ సంఘాల వారిని ఆహ్వానించి నెల రోజులపాటు రిలే దీక్షలు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాలకు పట్టణ, నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు శంకర్ రెడ్డి, నాసిన భాస్కర్ గౌడ్, జీ. శశి కుమార్, పామంజి మణి, ఎంబేటీ చంద్రయ్య, షేక్ జమాలుల్లా, ఆర్టీసీ యూనియన్ నాయకులు వైవీ. నారాయణ, వై. శ్రీనివాసులు, ఎం. సునీల్, వై. సునీల్, సిసింద్రీ, గౌస్ బాషా, ఎండి. ఇబ్రహీం, షేక్ ఇబ్రహీం, లేబాకు సుబ్బయ్య, ఫయాజ్, పఠాన్ అలీఖాన్, చల్లా వెంకటేశ్వర్లు, సాయినాథ్, శ్రీనివాసమూర్తి, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్లో ఘనంగా
# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

- దివ్యాంగులకు చంక కర్రలు దుప్పట్లు అందించిన శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి





**కాప్రా (ప్రశ్న న్యూస్)** జవహర్ నగర్ అంబేద్కర్ నగర్ ఎన్టీఆర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మాదిరెడ్డి హరినాధ రెడ్డి, శేఖర చారి హాజరై దివ్యాంగులకు చంక కర్రెలు దుప్పట్లు, అందించి వారిని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగవైకల్యం అనేది శరీరానికి మాత్రమే కానీ మనసు కాదు అని, అంగవైకల్యంతో బాధపడకుండా ఆత్మవిశ్వాసంతో బ్రతకాలని సూచించారు. దివ్యాంగులు నేడు అన్ని రంగాలలో సత్తా చాటుతున్నారని వారిని అభినందించారు. దివ్యాంగులకు ఎల్లవేళలా తమ సహకారం ఉంటుందని వారు అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు వచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తీర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్రఉపాధ్యక్షులు నేతి శ్రీధర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బత్తిని బిక్షపతి గౌడ్, పిఓడబ్ల్యూ విముక్తి కన్వీనర్ పెర్క సునీత, తెలంగాణ ఐక్యవేదిక వ్యవస్థాపకులు మబ్బు బాలు, జవహర్ నగర్ దివ్యాంగుల నాయకులు పెద్ద మేతరి రాము, డప్పు శీను, రమేష్,సమ్మయ్య, గణేష్,సోను, మరియు శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ స్వాములు వెంకట్ రెడ్డి, మహేష్ చారి, మాధవరెడ్డి , స్థానిక దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అత్యంత బలమైన భారత నౌకాదళం




భారత నౌకాదళం ప్రపంచంలోనే అత్యంత బలమైన సైన్యంగా ఎదిగింది. ఇది ప్రపంచంలోనే ఏడవ బలమైన నౌకాదళం. ఇది అండమాన్?, నికోబార్? పశ్చిమ, బెంగాల్, ఆంధ్రప్రదేశ్?, గుజరాత్?, తమిళనాడు, కేరళ, మహారాష్ట్రతో సహా పదకొండు కంటే ఎక్కువ నావికా స్థావరాలను కలిగి ఉంది. భారత్? అంతర్జాతీయ సంబంధాలను మెరుగుపరచడంలో ఓడరేవు ముఖ్యమైన పాత్ర పోషించింది.

భారత నౌకాదళం గర్వించదగ్గ యుద్ధాలు కూడా చేసింది. 1971 ఇండో పాకిస్తాన్? యుద్ధంలో పాకిస్తాన్? పై ఆపరేషన్? ట్రైడెంట్? ప్రారంభించింది. ఈ ఆపరేషన్? తో పాటు వివిధ ఆపరేషన్లలో మరణించిన సైనికులను స్మరించుకోవడానికి డిసెంబరు 4ని భారత దేశంలో నౌకాదళ దినోత్సవాన్ని జరుపుతారు. దాని గురించి తెలుసుకుందాం.

### నేవీ డే విశిష్టత

ఇండియన్? నేవి 1612 ఈస్ట్ ఇండియా కంపెనీచే స్థాపించబడింది. 1971 డిసెంబరు 4 భారత నేవీ అతిపెద్ద పాకిస్తానీ నౌకాశ్రయం కరాచి పోర్టుపై మెరుపుదాడి చేసిమూడు ఓడలను ముంచి వేసింది. ఈ దాడిని ఆపరేషన్ ట్రైడెంట్ అని అంటారు. దాని జ్ఞాపకార్ధంగానే భారతదేశంలో నేవీ డే జరుపుకుంటారు. దేశానికి నౌకా దళాల విజయాలు, దేశ రక్షణలో వారి పాత్రను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటారు. భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల సముద్ర విభాగం, భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. 17 వ శతాబ్దపు మరాఠా చక్రవర్తి, ఛత్రపతి శివాజీ భోంస్లే "భారత నావికా పితామహుడి" గా భావిస్తారు. భారత నావికాదళం దేశం సముద్ర సరిహద్దులను భద్రపరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం యొక్క అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది, ఉమ్మడి వ్యాయామాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదల్కెనవి వారి కర్తవ్యాలు.ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగుపరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది.ఈ నివేదిక ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధనౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదల్కెనవి భారత నావికాదళంలో భాగం. ఈ సందర్భంగా విశాఖ సాగరతీరంలో తూర్పు నౌకాదళం పలు సాహస విన్యాసాలను నిర్వహిస్తుంది.



**అమీనా కలందర్**
**(కవిరత్న, సీనియర్ జర్నలిస్ట్)**

## దివ్యాంగులు ఎన్ని అడ్డంకులు ఉన్నా
# ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) బుధవారం మహిళ శిశు దివ్యాంగుల వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలను మెదక్ లోని స్టేడియంలో జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి హేమ భార్గవి మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నారని అలాగే ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలను వారికి అనుగుణంగా మలుచుకొని వాటిలో విజయాలను సాధించాలని కోరారు. జిల్లాలో దివ్యాంగులకు ఏ విధమైన సమస్యలు ఉన్న వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని అలాగే దివ్యాంగులు అందరు కూడా అధైర్య పడకుండా వారికి నైపుణ్యత ఉన్నటువంటి రంగాలలో రాణించాలని తెలియజేశారు దివ్యాంగులు వారికున్న సమస్యలను గురించి జిల్లా సంక్షేమ అధికారి కి విన్నవించడం జరిగింది.వాటన్నింటిని కూడా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరిస్తామని చెప్పారు.అనంతరం దివ్యాంగుల ఆటల పోటీలలో విజయాలు సాధించిన వారికి బహుమతులను అందజేయడం జరిగింది. భవిత సెంటర్ నైబర్హుడ్ సెంటర్స్ పిల్లలు మరియు స్టాఫ్ పిల్లలకు డ్రాయింగ్ కాంపిటీషన్స్ కండక్ట్ చేసి వారికి బహుమతులు అందజేయడం జరిగింది

గవర్నమెంట్ సెక్టార్ లో ఉన్న దివ్యాంగులు పాల్గొన్నారు వారికి సన్మానం చేయడం జరిగింది భవిత సెంటర్స్ మరియు నైబర్ సెంటర్స్ యొక్క దివ్యాంగులు వారి సక్సెస్ స్టోరీస్ ని షేర్ చేయడం జరిగింది వారికి సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి హేమ భార్గవి అలాగే వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు అడిషనల్ పీడీ శ్రీమతి సరస్వతి , డిఎల్ఎస్ఎ పానెల్ అడ్వకేట్ నాగరాజు , మెప్మా హనుమంత్ రెడ్డి , భరోసా లీగల్ అడ్వైజర్, మరియు రామాయంపేట ప్రాజెక్టు సిడిపిఓ శ్రీమతి స్వరూప మెదక్ ప్రాజెక్టు సిడిపిఓ వెంకటరమణ మరియు జిల్లాలోని దివ్యాంగులు పాల్గొనడం జరిగింది.



# డిసెంబర్ 26న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

- ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- లయన్స్ క్లబ్ అధ్యక్షులు : డాక్టర్ సంతోష్ కుమార్



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో, రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో ఈ నెల డిసెంబర్ 26వ తేదీన (శుక్రవారం) ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ కంటి వైద్య శిబిరాన్ని పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్లో ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిబిరానికి హాజరయ్యే వారు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, రక్త పరీక్ష కోసం రూ.220 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా తినేందుకు ఒక ప్లేట్, గ్లాస్, రెండు దుప్పట్లు వెంట తీసుకురావాలని సూచించారు. ఆపరేషన్కు ఎంపికైన వారికి ఉచిత భోజన వసతి కల్పించనున్నామని పేర్కొన్నారు.కంటి ఆపరేషన్ చేసుకునే రోగులను వేములవాడ నుండి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి, శస్త్రచికిత్స అనంతరం తిరిగి తీసుకువస్తామని తెలిపారు. ఆపరేషన్ అనంతరం ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందజేయనున్నట్లు తెలిపారు.అర్హులైన కంటి రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన పత్రాలతో సమయానికి శిబిరానికి హాజరుకావాలని లయన్స్ క్లబ్ వేములవాడ అధ్యక్షులు డాక్టర్ సంతోష్ కుమార్ కోరారు. పూర్తి వివరాలకు డా. సంతోష్ కుమార్ - 90003 02223,లయన్ బచ్చు వంశీకృష్ణ - 91776 81744,లయన్ డా. కోయినేని ప్రవీణ్ - 97044 28009 లలో సంప్రదించాలని కోరారు.

# ఖమ్మం జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురి మృతి

సత్తుపల్లి, : ఖమ్మం జిల్లాలో బుధవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. సత్తుపల్లి మండలం కిష్టారంలో ఓ కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో బాలుడు మర్కట్ల శశి (11)తో పాటు యువకులు ఎస్.కె.సాజిద్ (25), సిద్దేసిజాయ్ (18) ఉన్నారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఖమ్మంలో అదృశ్యం..కాజీపేటలో ఆచూకీ లభ్యం

వైరా, : పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థినులు అదృశ్యమైన ఘటన ఖమ్మంలో సాయంత్రం కలకలం సృష్టించింది. రాత్రి సమయానికి ఆచూకీ తెలియటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ కథనం ప్రకారం.

. పోలీసు స్టేషన్ సమీపంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో పన్నెండేళ్ల వయసున్న ముగ్గురు బాలికలు ఏడో తరగతి చదువుతున్నారు. మూత్ర విసర్జన కోసం మధ్యాహ్నం సమయంలో ఒకరి తర్వాత మరొకరు బయటకు వెళ్లారు. రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండటంతో పాఠశాల ప్రహరీ కూల్చివేశారు. దీంతో వారు అక్కడి నుంచి తేలికగా వెళ్లిపోయారు. ఎంతకూ తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన పాఠశాల సిబ్బంది వెళ్లిచూడగా వారు కనిపించలేదు. దీంతో తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేపట్టిన పోలీసులు వారి పుస్తకాలను తనిఖీ చేయగా కొన్ని ఫోన్ నంబర్లు దొరికాయి. హైదరాబాద్కు చెందిన నంబర్లుగా గుర్తించి వాటిపై విచారణ చేపట్టారు.

## అవినీతి అధికారులపై
# చర్యలు తీసుకోవాలి: భాజపా

మానకొండూరు, : అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భాజపా నాయకులు ఆందోళన చేపట్టారు. జగిత్యాల జిల్లా మెట్పల్లి పురపాలక కార్యాలయాన్ని భాజపా నాయకులు ముట్టడించారు. అనంతరం ప్రధాన గేటు ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. బల్దియా కార్యాలయంలో చాలామంది ఉద్యోగులు డబ్బు లేనిదే పనులు చేయడం లేదంటూ నాయకులు ఆరోపించారు. అవినీతిలో కూరుకుపోయిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని పాలన సక్రమంగా నడిచేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్యాలయంలోనికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకొని సర్ది చెప్పడంతో వారు ఆందోళన విరమించారు.

# రెండో దశలో భారీగా నామినేషన్లు

హుజూరాబాద్, : రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల దాఖలుకు గడువు ముగిసింది. జిల్లాలో సర్పంచి, వార్డు స్థానాలకు భారీగా నామపత్రాలు వచ్చాయి. జగిత్యాల, చొప్పదండి నియోజకవర్గాల్లోని 144 సర్పంచి, 1,276 వార్డు స్థానాలకు ఈ దశలో ఎన్నికలు జరగనున్నాయి. సర్పంచి స్థానాలకు 941, వార్డు సభ్యులకు 2,927 నామినేషన్లు వచ్చాయి. చివరి రోజు కావడంతో సమయం ముగిసినప్పటికీ వరుసలో ఉన్న వారందరికీ టోకెన్లు జారీ చేసి రాత్రి వరకు నామినేషన్లు స్వీకరించారు. నామినేషన్ల ప్రక్రియను రాయికల్ మండలంలో కలెక్టర్ బి.సత్యప్రసాద్, జగిత్యాల మండలంలో ఎన్నికల సాధారణ పరిశీలకుడు జి.రమేష్ పరిశీలించారు. బుధవారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను పరిశీలిస్తారు. తిరస్కరణకు గురయిన నామినేషన్లపై ఈ నెల 4వ తేదీన ఆర్డీవోలకు అప్పీల్ చేసుకునే అవకాశముంటుంది. 5న వాటిని పరిష్కరిస్తారు. 6న మధ్యాహ్నం 3 గంటలకు ఉపసంహరణల అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల పేర్లు ప్రకటించి గుర్తులు కేటాయిస్తారు.

# ఆ గ్రామాల్లో సర్పంచి పదవికి ఒకే నామినేషన్

వేములవాడ, డిసెంబర్ 3(ఎ.ఎం.ఎస్): రాయికల్ మండలం వీరాపూర్ పంచాయతీలో సర్పంచి పదవి జనరల్ మహిళలకు కేటాయించగా సాయంత్రం గడువు ముగిసే సమయానికి ఒకే నామినేషన్ వచ్చింది. దిండిగాల గంగు మాత్రమే నామపత్రం దాఖలు చేయడంతో ఎన్నిక ఏకగ్రీవమయ్యే అవకాశముంది.

8 వార్డులకు కూడా ఒకటి చొప్పున నామినేషన్లు వచ్చాయి. కాగా దిండిగాల గంగు 2014లో సైతం సర్పంచిగా గెలుపొందారు. సారంగాపూర్ మండలం నాయకపుగూడెం నుంచి కొత్తూరి పుష్పనాథ్, భీంరెడ్డిగూడెం నుంచి మైనేని ప్రమీల, వడ్డెరకాలనీ నుంచి పల్లపు మాధవి, బీర్పూర్ మండలం గోండుగూడెంలో పుర్క దీపకల్పనలు సర్పంచి పదవికి నామినేషన్లు వేశారు. ఈ పంచాయతీల్లో ఒకటి చొప్పున నామపత్రాలు రావడంతో ఎన్నిక ఏకగ్రీవం కానుంది. వార్డులకు కూడా ఒక్కోటి చొప్పున నామపత్రాలు వచ్చాయి

## భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి..
# సర్పంచ్ పదవికి నామినేషన్

ఖమ్మం: భద్రాచలం సర్పంచ్ ఎన్నికల బరిలో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో మానే రామకృష్ణ నిలవడంతో అందరి దృష్టి ఆయనపైనే కేంద్రీకృతమైంది. వీఆర్వో ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి ప్రవేశించిన రామకృష్ణ, 2014లో భద్రాచలం టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి 10 వేలకు పైగా ఓట్లు సాధించారు. గతంలో రెండుసార్లు అసెంబ్లీ టికెట్ దక్కకపోయినా, పార్టీ అధిష్టానం సూచన మేరకు ప్రస్తుతం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా రంగంలోకి దిగారు.

# దీపికాకు అర్చన స్ట్రాంగ్ కౌంటర్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె గత కొద్ది కాలంగా నిత్యం వార్తల్లో నిలుస్తోంది. చాలా రోజులు గ్యాప్ తీసుకున్న ఆమె ఇటీవల మళ్లీ ఇండస్ట్రీకి రీఎంట్రీ ఇచ్చింది. ఈక్రమంలోనే దీపికాకు పలు భారీ ప్రాజెక్ట్స్‌లో నటించే అవకాశం వచ్చింది. కానీ ఆమె 8 గంటల పని దినాలు ఉండాలని దర్శకనిర్మాతలకే కండిషన్స్ పెట్టడంతో సెలెక్ట్ చేసిన ప్రాజెక్ట్స్ నుంచి తొలగించడంతో వివాదం కాస్త మరింత ముదిరింది. ఇక 'స్పిరిట్, కల్కి వంటి సినిమాల్లో దీపికాను సెలెక్ట్ చేసి తొలగించేశారు. కేవలం 8 గంటలు మాత్రమే పని చేస్తానని చెప్పడమే దీనికి కారణం అనే ప్రచారం జరుగుతోంది. ఇక కొందరు ఆమెకు సపోర్ట్‌గా నిలుస్తుండగా.. మరికొందరు మాత్రం వ్యతిరేకంగా ఉన్నారు. తాజాగా, ప్రొడ్యూసర్ అర్చన ఓ ఇంటర్వ్యూలో భాగంగా పని గంటల ఇష్యూపై స్పందించి అసలు నిజాలు బయటపెట్టింది. "9నుంచి 5 గంటల వరకు షూటింగ్ అనేది జరగని పని. ఎందుకంటే డిఫరెంట్ టైమ్స్ ఆఫ్ కాల్ షీట్స్ ఉంటాయి. కొన్ని సందర్భాల్లో సన్‌రైజ్ కాల్ షీట్ ఉంటే.. ఇంకొన్ని సార్లు సన్సెట్ కాల్ షీట్ ఉంటుంది. ఒకవేళ ఆధివారం షూటింగ్ చేశామంటే.. కాల్ షీట్స్ కాస్ట్ డబుల్ అవుతుంది. ఒక సినిమాకు సంబంధించిన ఒక టైం ఫ్రేమ్ పెట్టుకున్నప్పుడు దానిలో కచ్చితంగా ఫినిష్ చేయాల్సి వస్తుంది. ఒకవేళ అలా ఫినిష్ చేయకుంటే.. చాలా ప్రాజెక్ట్స్‌పై ఇంట్రెస్ట్‌లు పెరిగిపోతాయి. మేము ప్రొడక్షన్ హౌస్ పరంగా కరెక్ట్ సమయానికి శాలరీస్ ఇవ్వాలి. అలా చేయాలంటే టైమ్ పాటిస్తే సరిపోదు.. పని కూడా ముఖ్యమే. నేను నిజంగా చాలా సంతోషంగా ఉన్నాను. ఎందుకంటే ఇటీవల ఓటీటీల వలన.. అవే రిలీజ్ డేట్ కరెక్ట్‌గా పెట్టడం వల్ల షూటింగ్స్ కూడా పూర్తవుతున్నాయి. కొన్న మాత్రం విడుదల వాయిదా పడుతున్నాయి" అని చెప్పింది. ఇక ఇందుకు సంబంధించిన వీడియో చూసిన వారంతా అర్చన చెప్పింది నిజమని అంటున్నారు. దీపికాలాగా ఉంటే.. చాలా ఇబ్బందులు వస్తాయని అంతా అభిప్రాయపడుతున్నారు.

# నా కెరీర్‌లో దీ బెస్ట్ చాన్స్ ఇది



ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే హీరో, హీరోయిన్‌గా నటించిన మూవీ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మహేష్ బాబు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా విడుదలకు ముందే నుంచి భారీ బజ్ క్రియేట్ అయింది. నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ఆంధ్రకింగ్ తాలూకా' పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. బాక్సాఫీసు వద్ద సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోంది. ఈక్రమంలో.. తాజాగా, మూవీ మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఇక ఇందులో హీరోయిన్‌గా చేసి భాగ్యశ్రీ.. తన నటనకు మంచి రెస్పాన్స్ దక్కినందుకు సంతోషంగా ఉన్నట్లు తెలిపింది. అలాగే మహాలక్ష్మి పాత్ర చేయడం గర్వంగా ఫీల్ అవుతున్నట్లు వెల్లడించింది. సక్సెస్ మీట్‌లో భాగ్రశ్రీ ఈ సినిమా తనకు ఎంత ముఖ్యమో మాట్లాడుతూ.. "నిజం చెప్పాలంటే నేను ఈ సినిమాలో నటించకపోయి ఉంటే చాలా బాధపడేదాన్ని. నా కెరీర్‌లోనే నాకు దొరికిన మంచి చాన్స్ ఇది. ఇంత మంచి పాత్రను వదులుకుని ఉంటే కచ్చితంగా ఫీల్ అయ్యేదాన్ని. ఇందులో నా పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. నేను అలాంటి పాత్రలో కనిపించినందుకు చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాను. నేను నిజజీవితంలో మహాలక్ష్మిగా లేనని రిగ్రెట్‌గా ఫీల్ అవుతున్నా. 'ఆంధ్ర కింగ్ తాలూకా' టీమ్ లేకపోతే.. నేను లేను. ఈ బ్యూటిఫుల్ స్టోరీలో నన్ను భాగం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని చెప్పింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక ఆమె పాత్రపై సినీ ప్రముఖులు, ప్రశంసలు కురిపిస్తున్నారు. క్రిటిక్స్ కూడా ఆమె నటనను మెచ్చుకుంటున్నారు. హిట్స్ సొంతం చేసుకోలేకపోయినా భాగ్యశ్రీ ప్రేక్షకుల మనసులు కొల్లగొడుతోంది.

## సుధీర్‌ను నమ్మాను

# ఇలా చేస్తాడనుకోలేదు



సుడిగాలి సుధీర్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'గోట్'. ఇందులో దివ్య భారతి హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. జైశ్నవ్ ప్రొడక్షన్ , మాహాతేజ క్రియేషన్స్ లో అద్భుతం, టేనంట్ వంటి అద్భుతమైన చిత్రాలని నిర్మించిన మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మొట్ట రాజేంద్రన్, సర్వదమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, పృథ్వి, అడుకులం నరైన్, ఆనందరామరాజు, పమ్మి సాయి, చమ్మక్ చంద్ర, నవీన్ నేని కీలక పాత్రలో కనిపించబోతున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మూవీ వరుస అప్డేట్స్ రిలీజ్ చేస్తున్నారు. తాజాగా, టీజర్ విడుదల చేయగా.. ఇక ఈ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న నిర్మాత చంద్రశేఖర్ షాకింగ్ కామెంట్స్ చేశాడు. "ఒక హీరో నా రెండు మూవీస్‌లో వేలు పెట్టాడు... వాడి పని తర్వాత చెబుతాను. అతన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నా ఫస్ట్ మూవీ ఫిల్మ్ ఛాంబర్ దాకా వెళ్లింది. కానీ నేను మాత్రం వెళ్లలేదు. నా సినిమాకు రూ. 1.6కోట్ల బడ్జెట్ అని చెప్పి.. రూ. 4.8 అయ్యేలా చేశారు. మాకు ఈ విషయం చెప్పకుండానే హీరోయిన్‌ని ఎడిటింగ్‌లో 15 నిమిషాలు లేపేశారు. హీరోను డామినేట్ చేసేలా సల సీన్స్ పెట్టారు. ఈ చిత్రంలో జీవిత రాజశేఖర్ కూతురు శివానీ హీరోయిన్‌గా నటించింది. ఆ తర్వాత సినిమా నుంచి డైరెక్టర్ తప్పుకున్నారు. ఇదంతా చూసిన జీవిత రాజశేఖర్ గారు ఊరుకుంటారా..?" అని చెప్పుకొచ్చారు. కానీ ఆ హీరో పేరును మాత్రం రివీల్ చేయలేదు. అయితే అతను తెలుగు హీరోని అని తెలుస్తోంది. ప్రస్తుతం చంద్రశేఖర్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అంతా షాక్ అవుతున్నారు. అలాగే ఆ టాలీవుడ్ హీరో ఎవరా? అనే ఆలోచనలో పడ్డారు. కాగా.. 'గోట్' సినిమా రిలీజ్ డేట్ ఇంకా ఫిక్స్ కాలేదు. త్వరలోనే ప్రకటించనున్నట్లు టాక్. అయితే ఈ టీజర్ లాంచ్‌కు డైరెక్టర్‌తో పాటు సుడిగాలి సుధీర్ డుమ్మా కొట్టారు. ఎందుకంటే గతంలో.. డైరెక్టర్ 'గోట్' హీరోయిన్ దివ్య భారతిని చిలుక అని సంభోధించడంతో అది కాస్త వివాదాస్పద మైంది. ఇక ఈ విషయంపై హీరోయిన్ ట్వీట్ చేయడంలో అంతా చర్చకు దారితీసింది. అంత జరుగుతున్నప్పటికీ ఈ విషయంపై సుధీర్ స్పందించకపోవడం గమనార్హం. టీజర్ లాంచ్‌కి వస్తే.. మీడియా పలు ప్రశ్నలు అడుగుతుందని భావించి రాలేదు కావచ్చని నెటిజన్లు గుసుగుసలాడుకుంటున్నారు. ఇక సుధీర్ గురించి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సుధీర్ చాలా రెస్పాన్సిబుల్ పర్సన్ అనే ఈ సినిమా చేశాను. కింది నుంచి కష్టపడి పైకి వచ్చాడు. ఎప్పుడూ లేనంత బడ్జెట్ పెడుతున్నాం కాబట్టి, సినిమాకి న్యాయం చేస్తాడని హీరోగా సెలెక్ట్ చేశాం.



## అలా చేస్తే ఫస్ట్ బిగ్గెస్ట్

# మూవీగా అఖండ -2

నిర్మాతలకు సేఫ్ సైడ్ గా మారిన ఓటీటీలు గత నెలలో షాకిచ్చాయి. సినిమా హిట్, ఫ్లాప్ ఆధారంగా ఓటీటీలు సినిమాను కొనుక్కోవడం స్టార్ట్ చేశాయి. గతంలో అయితే హిట్టా , ఫట్టా అన్నది సంబంధం లేకుండా అగ్రిమెంట్ చేసుకున్న అమౌంట్ కు సినిమా కొనేవాళు . కానీ.. ఇప్పుడు ఆ రూల్ మారింది. థియేటర్లలో సినిమా బాగా ఆడితేనే అగ్రిమెంట్ అమౌంట్ పై 25 శాతం అదనంగా చెల్లించనున్నాయి ఓటీటీలు. ఒకవేళ బాగా ఆడకపోతే అగ్రిమెంట్ అమౌంట్ నుంచి 25 శాతం తగ్గించనున్నాయి. అయితే ఈ కొత్త నెట్ ఫ్లిక్స్ మోడల్ ను ఫాలో కానున్న తొలి భారీ చిత్రంగా అఖండ -2 తాండవం నిలవనుంది. రిలీజుకు రెడీ అయిన ఈ బిగ్గెస్ట్ మూవీ.. కొత్త ఓటీటీ రూల్స్ ను పాటించనుంది. కాగా.. చిన్న సినిమాలైతే 2-3 వారాలకు, కంటెంట్ ఉన్న సినిమాలు, పెద్దసినిమాలైతే గరిష్టంగా నాలుగు వారాలకు ఓటీటీల్లో రిలీజవుతున్నాయి. దీంతో థియేటర్లలో సినిమాలు చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తి చూపడం లేదు. కారణం ఏంటో అందరికీ తెలుసు. సినిమాల టికెట్ల రేట్లతో పాటు వాటర్ బాటిల్, పాప్ కార్న్, ఇతర స్నాక్స్ రేట్లు భారీగా ఉండటమే. నలుగురు ఫ్యామిలీ మెంబర్స్ కలిసి సినిమా చూడాలంటే కనీసం రూ. 2000 ఖర్చు చేయాల్సిన పరిస్థితి. ఇక అఖండ -2 సినిమా విషయానికొస్తే.. బోయపాటి శ్రీను - బాలయ్యల క్రేజీ కాంబినేషన్లో తెరకెక్కిన సినిమ. మరో రెండ్రోజుల్లా సినిమా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ తో భారీ హైప్ క్రియేట్ అయింది. థియేటర్లలో అఖండగా బాలకృష్ణ రుద్రతాండవం కన్ఫర్మ్ అంటూ.. ఫ్యాన్స్ నెట్టింట పోస్టులు పెడుతున్నారు.

# యూత్‌కి బాగా కనెక్ట్ అయ్యే సినిమా



హీరో శ్రీ నందు నటిస్తున్న నూతన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ సినిమాకి బ్యాకింగ్. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రంలో యామిని భాస్కర్ కథానాయికగా నటించగా, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రీ, మౌనిక కీలక పాత్రలు పోషించారు. ఈనెల 12న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. హీరో శ్రీ నందు మాట్లాడుతూ,'ఈ సినిమాకి మీలాంటి యువకుడి కథ అనే ట్యాగ్లైన్ పెట్టాం. ఈ కథ కూడా ఇప్పుడున్న సొసైటీకి రిలేట్ అయ్యేలాగా యూత్‌కి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు, డైరెక్టర్ సాయి రాజేష్, అనుదీప్ ఈ సినిమా చూసి చాలా అభినందించారు. సురేష్ బాబు చూసి వెంటనే సైన్ చేశారు. నిర్మాతగా నేను ప్రాఫిట్‌లో ఉన్నాను. ఈ సినిమాని తీసుకున్న సురేష్ బాబు కూడా చాలా హ్యాపీగా ఉన్నారు. ఇది టేబుల్ ప్రాఫిట్ ఫిలిం. ఇప్పుడు చాలా కాన్ఫిడెంట్‌గా చెప్తున్నా. ఈసారి విజయం మనదే. సినిమా చూడండి. ఫస్ట్ ఆఫ్ కొందరికి నచ్చుతుంది. సెకండాఫ్ అందరికీ నచ్చుతుంది. సినిమా మీకు నచ్చకపోతే ప్రెస్ మీట్ పెట్టి మరి మీకు క్షమాపణలు చెప్తాను. ఇది పొగరుగా చెప్పడం లేదు చాలా వినయంగా చెప్తున్నాను. ఒకవేళ ఫెయిల్ అయినా ఇక్కడే ఉంటా, సినిమాలు చేస్తాను. గెలిచే వరకు ప్రయత్నిస్తూనే ఉంటాను. అందరూ థియేటర్స్‌కి వచ్చి సినిమా చూడండి' అని తెలిపారు. 'ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. నందు కసితో వర్క్ చేయడం వల్లనే ఇంత అద్భుతంగా వచ్చింది' అని డైరెక్టర్ వరుణ్ రెడ్డి చెప్పారు.

# టెన్షన్ పెడుతున్న దృశ్యం 3 స్పీడు



ఫ్యామిలి థ్రిల్లర్ అనే కొత్త జానర్ సృష్టించిన దృశ్యం నుంచి మూడో భాగం కోసం అభిమానులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. దర్శకుడు జీతూ జోసెఫ్ మలయాళ వెర్షన్ పూర్తి చేసే పనిలో ఉన్నారు. నిన్నటితో మోహన్ లాల్ టాకీ పార్ట్ ఫినిష్ కావడం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. ఇంత వేగంగా అవుతుందని ఎవరూ అనుకోలేదు. ఇప్పుడీ పరిణామం ఇద్దరు హీరోల నిర్మాణ సంస్థలను, ఫ్యాన్స్ ని టెన్షన్ పెడుతోంది. హిందీలో అజయ్ దేవగన్ ఎప్పుడెప్పుడు దీన్ని తీద్దామాని వెయిట్ చేస్తున్నాడు. కానీ జీతూ జోసెఫ్ టీమ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వెళ్ళలేదు. దీంతో కొత్త కథని కూడా రిజర్వ్ లో పెట్టి ఉంచారట. అయితే అదే పేరుతో తీస్తే లీగల్ గా సమస్యలు వస్తాయి కాబట్టి ఏం చేయాలనే దాని మీద అజయ్ బృందం తర్జన భర్జన పడుతోందని ముంబై టాక్. ఇక వెంకటేష్ తో తీయాల్సిన తెలుగు రీమేక్ పనులు ఇంకా మొదలవ్వలేదు. మన శంకరవరప్రసాద్ గారు కోసం డిసెంబర్ దాకా డేట్లు ఇచ్చిన వెంకీ నెక్స్ట్ త్రివిక్రమ్ శ్రీనివాస్ సెట్స్ లోకి అడుగు పెట్టేస్తారు. ఇది వేసవిలో రిలీజ్ చేసేలా ప్లానింగ్ జరుగుతోంది. అప్పటిదాకా ఈయన అందుబాటులోకి రావడం అనుమానమే. దృశ్యం 3ని దీంతో సమాంతరంగా తీద్దామంటే లుక్స్ సమస్య రావొచ్చని ఆ ప్రతిపాదన పెండింగ్ పెట్టారట. సో కొంచెం ఎక్కువ టైం పట్టేలా ఉంది. ఇదంతా ఎలా ఉన్నా మోహన్ లాల్ దృశ్యం 3 ముందు రిలీజైపోవడం ఖాయం. మూవీ లవర్స్ ఉండబట్టలేక ఏదోలా దాన్ని చూసేస్తారు. ట్విస్టులు స్పాయిలర్స్ రూపంలో సోషల్ మీడియాలో వచ్చేస్తాయి. వీటిని కంట్రోల్ చేయడం అసాధ్యం. పైగా ఓటిటి డీల్ కూడా నూటా ముప్పై కోట్లకు జరిగిందని మల్లువుడ్ టాక్.

# 'మోగ్లీ' ట్రైలర్ రిలీజ్



హీరో రోషన్ కనకాల తన రెండవ చిత్రంగా 'మోగ్లీ 2025'లో నటిస్తున్నారు. సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. మంగళవారం కథానాయిక రష్మిక మందన్న ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ విలన్ పాత్రను పోషించిన బండి సరోజ్ కుమార్ పరిచయంతో ప్రారంభమవుతుంది. కథనం మోగ్లీ ప్రశాంతమైన ప్రపంచానికి మారుతుంది. అతని గర్ల్ ఫ్రెండ్, చెవిటి-మూగ డ్యాన్సర్, అడవిలో షూటింగ్ చేస్తున్న ఫిల్మ్ యూనిట్‌లో భాగం. దర్శకుడు ఆమెతో ఫ్లిర్ట్ చేయడానికి ప్రయత్నించినప్పుడు, మోగ్లీ వార్నింగ్ ఇస్తాడు. సరోజ్ కుమార్ ఆ ప్రాంతంలో పోస్టింగ్ కావడం, ఆ అమ్మాయి పట్ల అతనికి ఉన్న ఆసక్తితో ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయి. ఆమెను రక్షించాలని నిశ్చయించుకున్న మోగ్లీ యుద్ధానికి సిద్ధమవుతాడు. ఈనెల 12న విడుదల కానున్న ఈ చిత్రంపై ట్రైలర్ అంచనాలని భారీగా పెంచింది అని చిత్ర యూనిట్ తెలిపింది.

# 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడానికి ప్రణాళికలు

**- హుస్నాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి - హుస్నాబాద్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని హామీ**

**- తెలంగాణలోని నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని నిరుద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలో 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్టుగా ప్రకటించారు. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌లో రూ. 262.78 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బబాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. తెలంగాణ సాధించుకున్నది ఉద్యోగాల కోసమేనని నిరూపించాం. ఇంకొక 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. త్వరలోనే 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోపు లక్ష ఉద్యోగాలను భర్తీ చేయనున్నాం" అని పేర్కొన్నారు. తమది ప్రజా ప్రభుత్వం అని ప్రజల కోసం పనిచేస్తుందని, ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌పై తమ ప్రభుత్వం దృష్టి పెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ స్ఫూర్తితోనే తాము ముందుకెళున్నామని చెప్పారు. లక్ష కోట్ల రూపాయలు పెట్టి కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయ్యిందని విమర్శించారు. ఆనాడు ఎస్ఆర్ఎస్పీని నెహ్రూ కడితే ఇప్పటికీ చెక్కు చెదరలేదని ఆనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే దేశానికి సేవలు అందిస్తున్నాయని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అలాగే పనిచేసే వ్యక్తిని, మంచోడిని గ్రామ సర్పంచ్‌గా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వీలైనంత వరకు సర్పంచ్ లను ఏకగ్రీవం చస్నుకోవాలని సూచించారు.

### సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల వివరాలు..

- రూ. 44.12 కోట్లతో హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం.
- రూ. 45.15 కోట్లతో హుస్నాబాద్‌లో ఏటీసీ ఏర్పాటుకు శంకుస్థాపన.
- రూ. 20 కోట్లతో హుస్నాబాద్ మునిసిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు.
- రూ. 8.60 కోట్లతో ఆర్టీఏ యూనిట్ కార్యాలయం.
- రూ. 86 కోట్లతో హుస్నాబాద్ అర్బన్ - కొత్తపల్లి ప్యాకేజీ-1 లో భాగంగా 4 లైన్ల రహదారి నిర్మాణం.
- రూ. 58.91 కోట్లతో హుస్నాబాద్ - అక్కన్నపేట 4 లైన్ల రహదారి నిర్మాణం.

# ఉద్యోగుల ఆశలపై నీళ్లు జల్లిన కేంద్రం

**- ఈపీఎస్ 95 పెన్షన్ పై తాజా క్లారిటీ**







**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఉద్యోగుల భవిష్యనిధిలో చందాదారులుగా ఉన్న వారికి రిటైర్మెంట్ తర్వాత ఇచ్చే కనీస పెన్షన్ ను కేంద్ర పెంచబోతున్నట్లు తాజాగా ప్రచారం మొదలైంది. ఈపీఎస్ 95 పెన్షన్ పథకం కింద వీరికి ప్రస్తుతం చెల్లిస్తున్న కనీస మొత్తం వెయ్యి రూపాయల నుంచి రూ.7500కు పెంచబోతున్నట్లు దీని సారాంశం. దీంతో కేంద్రం ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై ప్రకటన చేస్తుందని కూడా ఉద్యోగులు ఆశించారు. కానీ వారి ఆశలపై కేంద్రం నీళ్లు జల్లింది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉద్యోగులు రిటైర్మెంట్ తర్వాత కనీస పెన్షన్ అందుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కేంద్రం వీరికి ఇచ్చే మొత్తం సవరించి 7500కు పెంచుతుందని వారు ఆశించారు. కానీ అలాంటి ఆలోచనేదీ లేదని ఇవాళ పార్లమెంట్ లో కేంద్ర కార్మికశాఖ సహాయమంత్రి శోభా కరంద్లాజే తేల్చిచెప్పేశారు. పార్లమెంట్ లో ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆమె ఈ క్లారిటీ ఇచ్చారు. ఉద్యోగులకు చెల్లించే వేతనాల్లో యజమాని ఇచ్చే 8.33 శాతం వాటాతో ఉద్యోగుల పెన్షన్ నిధికి నిధులు అందుతున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఏటా దీని ద్వారానే ఉద్యోగులకు పెన్షన్ అందిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. అయితే ప్రస్తుతం ఈ పెన్షన్ పథకం నిధి లోటులో ఉందని ఆమె తెలిపారు. దీంతో ప్రభుత్వం అదనపు నిధులు ఇవ్వాల్సి వస్తుందన్నారు. కాబట్టి కనీస పెన్షన్ పెంపు ఆలోచన చేయడం లేదని ఆమె పేర్కొన్నారు. ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు 58 ఏళ్ల వయస్సు వచ్చాక ఈ పెన్షన్ ఇవ్వడం ప్రారంభిస్తారు. ఉద్యోగులు సర్వీసులో ఉండగా పొందిన చివరి జీతం ఆధారంగా కనీసం వెయ్యి రూపాయలు, గరిష్టంగా 7500 వేలు పెన్షన్ గా ఇస్తున్నారు. అయితే ఈ కనీస మొత్తాన్ని 7500 చేయాలనే డిమాండ్లు ఉన్నాయి. కానీ కేంద్రం మాత్రం దీనికి అంగీకరించడం లేదు. లోటు బడ్జెట్ ను కారణంగా చూపి ఈసారి కూడా తప్పించుకుంది.

# చెరువును తలపిస్తున్న పంట పొలాలు

**- గగ్గోలు పెడుతున్న రైతులు, పట్టించుకోని అధికారులు**





**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** మండలంలోని అమ్మపాలెం గ్రామంలో నీట మునిగిన పంట పొలాలు గగ్గోలు పెడుతున్న రైతులు. చుక్కల నిడిగల్లు చెరువు కు చల్లపాలెం తొండమనాడు, తదితర గ్రామాల నుంచి వచ్చే వాన నీరు మొత్తం కలుసు కాలువకుండా ఈ చెరువుకు చేరుతుందన్నారు. ఇక్కడి నుంచి కలుజు కాలువ పాత రోజుల్లో పెద్దదిగా ఉండేదని దాని ద్వారా స్వర్ణముఖి నదిలోకి నీరు నిల్వ ఉండకుండా వెళ్లేదని రైతులు చెబుతున్నారు. చుక్కల్నిడిగల్లు చెరువు కలుజు ఎత్తు పెంచడంతో అమ్మపాలెం గ్రామంలో సుమారు 200 నుంచి 300 ఎకరాల వరకు నీట మునిగిపోయి పంట నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. ఇళ్లల్లో కూడా నీరు చేరుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని రైతులు మాట్లాడుతూ చిన్న సన్న కారు రైతులు ఈ పొలాల పై ఆధారపడి బతుకుతున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం పాత రికార్డు ప్రకారం ఇరిగేషన్ అధికారులు ఇచ్చిన అంచనాలకు మించి 2 1/2 అడుగులు చుక్కలు నిడుగల్ చెరువు కలుజు ఎత్తు పెంచడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు రెవెన్యూ రికార్డ్స్ పరిశీలించి స్వర్ణముఖి నదిలో కలిసే కలుజు కాలువను పూడిక తీయించి, చుక్కల్నిడిగల్ చెరువు కలుజు హైట్ కూడా తగ్గించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వారు చెప్తున్నారు. ఏ ప్రభుత్వాలు మారినా రైతులకు మేలు చేయడం లేదని, ఈ ప్రభుత్వంలోనైనా మాకు న్యాయం చేయాలని వారు వాపోతున్నారు. చుక్కల నిడిగల్లు గ్రామస్తులు కలుజు పై ఇసుక బస్తాలను అడ్డుగా వేయడంతో ఇంకా ఇళ్లల్లోకి నీరు చేరుతుందని, బాత్రూంలో నుంచి నీరు వెళ్లకుండా ఇబ్బందులు పడుతున్నామన్నారు. దీనిపై ఉన్నతాధికారులు వచ్చి చూస్తూ వెళుతున్నారే తప్ప మాకు న్యాయం చేయడం లేదని వారు వాపోతున్నారు. ఈ విషయమే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు అయినా ఆయన కూడా స్పందించలేదు అంటూ ఆగదని వ్యక్తం చేస్తున్నారు. గత పాలకుల వైఫల్యం తోనే మా గ్రామానికి ఈ దుస్థితి పట్టిందని బాహాటంగానే చెప్తున్నారు. రైతులు అప్పులు తెచ్చి విత్తనాలు చెల్లి నారుమల్లు ఇంకో వారంలో పొలాల్లో నాట్లు వేద్దాం అనుకునే లోపు వాన నీటితో పంట పొలాలు మునిగిపోవడం నారుమల్లు కుళ్ళిపోవడంతో రైతులు నష్టపోయారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి రైతులను ఆదుకోవాల్సిందిగా వారు కోరుతున్నారు. రైతులంతా కలిసి ఏ అధికారుల దగ్గరికి వెళ్లిన మాకు న్యాయం జరగడం లేదన్నారు. మా సమస్యను స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి స్థానిక టిడిపి నాయకులతో కలిసి తీసుకెళ్తామన్నారు.

# ఎంపీ సుధా రామకృష్ణన్‌కి ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** ఏఐసీసీ పరిశీలకులు, పార్లమెంట్ సభ్యులు సుధారామకృష్ణన్, పిసిసి పరిశీలకులు మదన్మోహన్ రెడ్డి,వెంకటగిరి నియోజకవర్గ సమీక్ష సమావేశం నిమిత్తం విచ్చేసిన సందర్భంగా రేణిగుంట ఎయిర్పోర్ట్ నందు ఆమెకు డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో శాలువాలతో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కైలాసగిరి నూతన అసోసియేషన్ ఎన్నిక

**- అభివృద్ధి కోసం బరిలో నిలబడ్డ నాయకులకి ఓటు వేసిన కైలాసగిరి వాసులు**

**- కైలాసగిరి అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కైలాసగిరిని అభివృద్ధి పథంలో నడిపిస్తాం**



**కాప్రా (ప్రశ్న న్యూస్)** ఆదివారం రోజు జరిగిన కైలాసగిరి అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా పంగ యాకూబ్ ఉపాధ్యక్షుడిగా రాందాస్ నాయక్ ని ప్రధాన కార్యదర్శిగా దామెర కుమార్ ని జాయింట్ సెక్రటరీగా ఎర్ర సామ్సంగ్ ని కోశాధికారి రామ్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి మమ్మల్ని గెలిపించారు. ఈ సందర్భంగా కైలాసగిరి నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కైలాసగిరి అభివృద్ధికి నిత్యం పాటుపడుతూ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాటం చేసి అభివృద్ధి చెరిపిస్తామని తెలిపారు. కైలాసగిరి ప్రజలు ఎప్పుడు అభివృద్ధి చేసే నాయకులకే ఓటు వేసి గెలిపిస్తారని ఈ గెలుపు అభివృద్ధికి ఒక నాంది అని అన్నారు. కైలాసగిరిలో ప్రతి సమస్యపై అనునిత్యం ప్రజల సేవకై పనిచేస్తూ ముందుకు సాగుతామని గతంలో కంటే మరింత ఎక్కువ పనులు చేయించి కాలనీని కాలనీవాసుల అభివృద్ధికి తోడ్పడుతామని అన్నారు. మాకు వెన్నుదన్నుగా నిలబడి మమ్మల్ని ముందుకు నడిపించి గెలిపించిన ముఖ్య నాయకులకు మహిళలకు యువకులకు మా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు, కార్యదర్శులు, మెంబెర్స్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహణం



**మేడ్చల్ ( ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మున్సిపాలిటీలో మున్సిపల్ అధ్యక్షులు జెల్లీ శైలజ హరినాథ్ అధ్వర్యములో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహణం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాడ్లాడుతూ న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ మతం పైన అనుచిత వాక్యాలు చేయడం సరైనది కాదని హెచ్చరించారు. హిందూ దేవుళ్లపై రేవంత్ రెడ్డి అవహేళన చేస్తూ మాట్లాడిన మాటలకు హిందువులంతా ఏకమావాల్సిన సమయం అసణమైంది అన్నారు, హిందూ దేవుల జోలికివస్తే ఊరుకునేది లేదు అని ఈ సందర్భంగా హెచ్చరించారు, హిందువుల పై సీఎం వాక్యాలు పెళ్లికానోలకు హనుమంతుడు, మందుతాగేటోలకు ఇంకో దేవుడని ఇంత అహంకారపూరితమైన మాటలు మానుకోవాలి అని అన్నారు, ఓటు బ్యాంకు రాజకీయలుమానుకోవాలని, కేవలం రాహుల్ ఖాన్ మెప్పు కొరకు రేవంత్ రెడ్డి ఎంత శ్రమించిన పోయే కాలం దగ్గర్లోనే ఉన్నదన్నారు. ఈ కార్యక్రమామూలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, ఎల్లంపేట్ జగన్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు జాకట ప్రేమ్ దాస్, వంశీ విజయ్, సీనియర్ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, మురళి గుప్తా,సి ఎచ్ శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర నాయకులు రాగం అర్జున్, జిల్లా నాయకులు లవంగ శ్రీకాంత్, రాఘవ రెడ్డి,వంశీధర్ రెడ్డి, మున్సిపల్ నాయకులు మైసరి రాజు, సర్వేశ్వర్ రెడ్డి, సాయికుమార్, మహిళ నాయకులు కృష్ణ ప్రియ, అనిత, నరేందర్, ఈశ్వర్, వెంకటేష్,గౌలికర్ మహేష్, జాకట బాబు రాజ్, ఎన్.శ్రీనివాస్ గౌడ్, మహేందర్, మహేష్, నికిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాజకీయాలు తెలంగాణ లో చెల్లదు

**- కాంగ్రెస్ నేత పానుగంటి మహేష్ కుమార్**



**మేడ్చల్ ( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళ మీద అభ్యంతకరంగా మాట్లాడారాని బీజేపీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ బీజేపీ వాళ్ళు వాళ్ళ స్వార్ధ రాజకీయాల కోసం కొన్ని చోట్ల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మని దహనం చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని మేడ్చల్ నియోజకవర్గం ఎ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ కుమార్ అన్నారు తెలంగాణ రాష్ట%శీ% ద్వారా వచ్చే ఆదాయాన్ని కేంద్రం తీసుకొని మనకి రావాల్సిన ఆర్థిక వనరులు ఇవ్వకుండా బీజేపీ పాలిత రాష్ట్రాలకు దారి మళ్లీస్తుందని ఆరోపించారు. బీజేపీ నాయకులకు తెలంగాణ రాష్ట్రం మీద అంత ప్రేమ ఉంటే మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా ఉండాలని సూచించారు. 8 మంది ఎంపీలు ఉన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి నిధులు తీసుకురాకుండా ప్రజల్ని మోసం చేస్తూ కేవలం దిష్టి బొమ్మలాగా వ్యవహారిస్తున్నారు అని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో చీకటి మిత్రులైన బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణ లో కనిపించవు అని పేర్కొన్నారు. ఎక్కడ పోటీ చేసిన డిపాజిట్ దక్కించుకొని బిజెపి అనవసర రాజకీయాలు మానుకొని ప్రజలకు దగ్గరయ్యే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పానుగంటి మహేష్ కుమార్ సూచించారు.

# రోడ్లపై ధాన్యం ఆరబోతలు

## అటకెక్కిన రోడ్డు భద్రతా నిబంధనలు

- ధాన్యం ఆరబోతలతో వాహణదారులకు ప్రాణ సంకటం
- ప్రాణాలు పోతున్న చలనంలేని ప్రభుత్వ యంత్రాగం
- రాత్రి వేళల్లో ప్రయాణించాలంటే జంకుతున్న వాహణదారులు
- రోడ్లపై ధాన్యం ఆరబోతలపై కఠిన చర్యలు చేపట్టాలి
- ధాన్యం రాసులపై నల్లటి టార్పలిన్ కవర్ కప్పడంతో పెరిగిన రోడ్డు ప్రమాధాలు
- రోడ్డు భద్రతా నిబందనల ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి
- రోడ్లపై ధాన్యం ఆరబోతలపై సంభవించే ప్రమాధాలపై రైతులకు అవగాహణ కల్పించాలి






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రైతులు తాము పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో వాహణధారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ముఖ్యంగా రాత్రివేళ ఆరబోసిన ధాన్యాన్ని రాసులుగా పోసి నల్లని టార్పాలిన్ కప్పి ఉంచడం వల్ల వాహనదారులకు అవి కనిపించక పోవడంతో ప్రమాదాలు జరిగి భారీగా ప్రాణనష్టం జరుగుచున్నను సంబందిత సిబ్బందికి సోయిలేదు. వరి పంటలను యంత్రాలతో కోయడం వల్ల ధాన్యం పచ్చిగా ఉండడంతో ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు వ్యవసాయ బావుల వద్ద కల్లాలు లేకపోవడం, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపడు స్థలం లేకపోవడంతో రైతులు తాము పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబోసేందుకు రోడ్లను వినియోగించుకుంటున్నారు. వరి, జొన్న, మొక్కజొన్న పంటలను ఆరబోయడానికి సమీపంలోని రోడ్లను కల్లాలుగా వాడుకోవడంతో వాహణధారులకు ప్రాణ సంకటంగా మారింది. ఇదిలాఉండగా రైతులు తాము పండించిన మక్కలు, వడ్లు, సోయబిన్ తదితర పంటలను రోడ్లపై ఆరబోస్తు ధాన్యానికి అడ్డుగా రాళ్లను పెడుతుండడంతో వీటిని గమనించకుండా ప్రయాణాలు సాగిస్తున్న వాహనదారులు రోడ్డు ప్రమాదాల భారిన పడడమే కాక ప్రాణాలు కోల్పోతున్నారు. బీటీ రోడ్లపై ఎలాంటి ధాన్యం ఆరబోతలు చేయకూడదని, ఎవరైనను రోడ్డు నిబంధనలను ఉల్లంగించి రోడ్లపై ధాన్యం ఆరబోసే వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని వాహణధారులు కోరుచున్నారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం నేరమే కాక ప్రాణాంతకమని, రాత్రి వేళలో స్పష్టంగా కనిపించక పోవడంతో వాహనాలు ధాన్య కుప్పలకు ఢీకొని ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ రోడ్లతో పాటు జాతీయ రహదారులపై దారి పొడవునా ధాన్యం కుప్పలు కనిపిస్తుండగా అక్కడే ధాన్యం కొనుగోలు చేస్తుండడం ధారుణమైన విషయం.

### ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..

ధాన్యం రోడ్లపై ఆరబోస్తుండడంతో నిత్యం వాహనదారులు ప్రమాదాల భారిన పడుతు ప్రాణాలు కోల్పోతున్నాయి. రోడ్లపై పంటలను ఆరబెట్టకుండా, నూర్పిడీలు చేపట్టకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలి డిమాండ్లు వినిపిస్తున్నాయి.

### రాత్రివేళ ప్రయాణమంటేనే జంకుతున్న ప్రజలు..

ప్రజలు తమ పనులను మూగించుకొని బైక్‌పై ప్రతి నిత్యం రాత్రి సమయాల్లో ఇంటికి వెళ్తుంటారు. అయితే పంటల కోత సీజన్‌లో రాత్రివేళ బైక్ నడపాలంటేనే జంకుతున్నారు. రోడ్లపై ధాన్యం కుప్పలపై నల్లటి ప్లాస్టిక్ కవర్ కప్పడంతో రాత్రి సమయంలో బీటీ రోడ్డు మాదిరిగానే కనిపించడం వల్ల వాహనదారులు దీనిని గమనించక పోవడంతో ప్రమాదాల భారిన పడుతున్నారు. సమస్యపై దృష్టి సారించి రోడ్లపై కల్లాలు చేయకుండ సంబందిత అధికారులు రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంది.

### రైతులు సహకరించాలి..

ప్రజల ప్రాణాలు పోతున్న రైతులు మాత్రం పట్టించుకోకపోవడం బాధాకరంగా మారింది. వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా నిబందనలను ఉల్లంగించి రోడ్లపై ధాన్యం ఆరబోతలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు. అలాగే వాహణదారులకు ఇబ్బందులు సృష్టించకుండా రైతులు ధాన్యాన్ని వేరే చోట ఆరబోసుకునేలా సహకరించాలని వాహణదారులు కోరుచున్నారు.

# రైల్వే శాఖలో కీలక మార్పు

## - తత్కాల్ కౌంటర్ బుకింగ్స్‌కు ఓటీపీ తప్పనిసరి




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తత్కాల్ టిక్కెట్లకు సంబంధించి రైల్వే శాఖ మరో మార్పునకు సిద్ధమవుతోంది. రైల్వే రిజర్వేషన్ కౌంటర్ల వద్ద తీసుకునే తత్కాల్ టిక్కెట్లకు వన్ టైమ్ పాస్‌వర్డ్‌ను తప్పనిసరి చేయనుంది. తత్కాల్ టిక్కెట్ బుకింగ్‌లో అక్రమాలను అరికట్టేందుకు ఈ నిబంధనను అమలు చేయాలని రైల్వే శాఖ భావిస్తోంది. రిజర్వేషన్ కౌంటర్ల వద్ద నవంబర్ 17 నుంచి ఓటీపీ ఆధారిత తత్కాల్ టిక్కెట్ బుకింగ్ విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. తొలుత కొన్ని రైళ్లతో మొదలు పెట్టి తర్వాత 52 రైళ్లకు విస్తరించింది. రాబోయే కొద్ది రోజుల్లో ఈ విధానాన్ని అన్ని రిజర్వేషన్ కార్యాలయాలకు విస్తరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రైల్వే శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అంటే ఇకపై కౌంటర్ వద్ద రిజర్వేషన్ ఫారమ్ నింపిన తర్వాత బుకింగ్ సమయంలో మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేస్తేనే టిక్కెట్ బుక్ అవుతుంది.

# కోకాపేటలో మరోసారి కోట్లు పలికిన భూములు

## - రూ.131 కోట్లుకు ఎకరా భూమి




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ పరిసర ప్రాంతమైన కోకాపేటలో భూములు మరోసారి కోట్లాది రూపాయలు పలికాయి. ఫ్లాట్ నెంబర్ 19లో ఎకరా భూమి ఏకంగా రూ.131 కోట్లకు అమ్ముడుపోయింది. మొత్తం నాలుగు ఎకరాల భూమిని వేలం వేయగా ప్రభుత్వానికి రూ.524 కోట్ల ఆదాయం సమకూరింది. అదేవిధంగా, ఫ్లాట్ నెంబర్ 20లో కూడా వేలం నిర్వహించారు. కోకాపేటలోని నియోపొలిస్ భూములకు సంబంధించి బుధవారం మూడో విడత వేలం ప్రక్రియ ముగిసింది. ఈ వేలంలో ఫ్లాట్ నెంబర్ 19లో ఎకరా భూమి రూ.131 కోట్లు, ఫ్లాట్ నెంబర్ 20లో ఎకరం రూ.118 కోట్ల ధర పలికింది. బుధవారం జరిగిన వేలంలో 8.04 ఎకరాలకు గాను హెచ్ఎండీఏకు సుమారు రూ. వెయ్యి కోట్ల ఆదాయం వచ్చింది. మొత్తంగా మూడు విడతల్లో ఆరు ప్లాట్లలోని 27 ఎకరాలకు రూ.3,708 కోట్ల ఆదాయం సమకూరింది. ఈసారి మొత్తం 44 ఎకరాల భూమిని నాలుగు విడతల్లో హెచ్ఎండీఏ వేలం వేస్తోంది. కోకాపేట గోల్డెన్ మైల్‌లోని 2 ఎకరాలు, మూసాపేటలోని 15 ఎకరాలకు డిసెంబర్ 5న ఈ-వేలం నిర్వహించనున్నారు.

# మున్సిపాలిటీలలో ఖజానా ఖాళీ

- పాత తేదీలతో చెక్కుల పంపిణీ - షురూవు అయిన కమిషనర్ల అవినీతి దందా
- విలీన కొత్త మున్సిపాలిటీలలో ఖజానా ఖాళీ చేస్తున్న కమిషనర్లు
- పెద్ద కాంట్రాక్టర్లకే చెక్కులు చిన్న కాంట్రాక్టర్లను వదిలి వేస్తున్న కమిషనర్లు
- ముడుపులు ఇచ్చుకో కాంట్రాక్టు బిల్లుల చెక్కు పుచ్చుకో అన్నట్టు కమిషనర్ల వ్యవహారం
- పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులను అనుకూలమైన కాంట్రాక్టర్లకు చెక్కుల పంపిణీ మిగతా కాంట్రాక్టర్లను గాలికి వదిలేసిన కమిషనర్లు
- మున్సిపల్ శాఖలో అవినీతి అక్రమాలను గాలికి వదిలేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మున్సిపల్ శాఖ ఉన్నత అధికారులు డ్యూటీ చేస్తున్నారా.? నిద్రపోతున్నారా.?
- మున్సిపల్ శాఖలో అధికారులు ఎంత దోచుకుంటే అంతే, దోచుకున్నోడికి దోచుకున్నంత చోద్యం చూస్తున్న రేవంత్ ప్రభుత్వ










**పిర్జాది గూడ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ అధికారులకు చిన్న అవకాశం వచ్చిన అవినీతి అక్రమాలు చేయడానికి అస్సలు వెనుకాడరు అన్నట్లుగా మారింది నగర శివారులలో ఉన్న మున్సిపాలిటీల పరిస్థితి గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపాలిటీలు విలీనం చేయడంతో కమిషనర్లు అధికారులు ఇక దొరికినంత దోచుకో అన్నట్లుగా ఒక్కొక్క సెక్షన్లో ఒక్కో తరహా దోపిడీకి తెగబడ్డారు. అందులో కూడా ఎవరు ఎక్కువ కమిషన్ ఇస్తే వారికి టక్కున పనిచేసి పెట్టేస్తున్నారు. పెండింగ్ బిల్లులు ఉన్న కాంట్రాక్టర్లను పిలిచి మరి కమిషన్ రేట్లు మాట్లాడుకొని నిధులు టకటక ఇచ్చేస్తున్నారని ప్రజలు ఆలోచిస్తున్నారు. మరి ఇంకా జరుగుతుంటే మున్సిపల్ శాఖ మంత్రి అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోకపోవడంతో దొంగల చేతికి తాళాలు ఇచ్చినట్లుగా మారింది మున్సిపల్ శాఖ వ్యవహారం. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ లో కొత్తగా విలీనమైనటువంటి మున్సిపాలిటీలలో ఖజానా కాళీ చేస్తున్న కమీషనర్లు పట్టించుకోని ప్రభుత్వం అంటూ ప్రజలు మండిపడుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్లో కొత్తగా విలీనమైనటువంటి మున్సిపాలిటీలలో ఇప్పటివరకు జమ చేసిన నిధులు త్వరగా ఖాళీ చేయాలన్న దురుద్దేశంతో పెద్ద మొత్తంలో ముడుపులు ఇచ్చుకో చెక్కులు పుచ్చుకో అన్నట్టు కమిషనర్లు వ్యవహరిస్తున్నారని స్థానికంగా ఉన్నటువంటి బిల్లులు రాని కాంట్రాక్టర్లు ఆవేదనకు గురి అవుతున్నామని తెలిపారు. ముడుపులు ఎక్కువ ఇచ్చిన వారికి త్వరగా చెక్కులు ఇస్తున్నారని విలీనం చేసుకున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రభుత్వం నిధులు ఉన్న ఖజానాను ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారో అర్థం కావట్లేదు అని సదరు కాంట్రాక్టర్లు అన్నారు. పెద్దపెద్ద కాంట్రాక్టులు చేసేవారికి త్వరగా బిల్లులు ఇస్తున్నారని పెద్ద మొత్తంలో ముడుపులు వచ్చేటట్లు చూస్తున్న కాంట్రాక్టర్లకు చెక్కులు పాత తేదీలలో ఇస్తున్నారని ముడుపులు ఇవ్వని కాంట్రాక్టర్లకు చెక్కులు ఇవ్వడం లేదంటూ ఆవేదన చెందుతున్నామని తెలిపారు. శివారు మున్సిపాలిటీలలో అకౌంటు ఫ్రీజింగ్ చేయకపోవడంతో ఉన్నటువంటి నిధులను పక్కదోవ పట్టిస్తూ కాంట్రాక్టర్ల నుండి పెద్ద మొత్తంలో మూడుకులు తీసుకుంటున్నారని బోడుప్పల్, నాగారం, పీర్జాదిగూడ ఘట్కేసర్ కొంపెల్లి దుండిగల్ నిజాంపేట్ తదితర విలీన మున్సిపాలిటీలలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టర్లు పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. కమిషనర్లు వాళ్లు చెబితే వినే వాళ్ళకి చెక్కులు ఇస్తున్నారు తప్ప మిగతా కాంట్రాక్టర్లకు ఇవ్వడం లేదంటూ పెద్ద ఎత్తున ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసిలో విలీనం అయినటువంటి మున్సిపాలిటీలలో ఉన్నటువంటి నిధులు పక్కదోవ పట్టకుండా నిధులను ఫ్రీజంగ్ చేసి సక్రమమైన పద్ధతిలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలంటూ కాంట్రాక్టర్లు తెలిపారు. అప్పులు తెచ్చి, ప్లాట్లు, బంగారం కుదరపెట్టి అభివృద్ధి పనులు కష్టపడి చేస్తుంటే అధికారులు మాత్రం వాళ్లకు నచ్చిన కాంట్రాక్టర్లకే పెద్ద మొత్తంలో చెక్కులు పంపిణీ చేస్తూ పెద్ద మొత్తంలో ముడుపులు దండుకుంటున్నారని స్థానిక కాంట్రాక్టర్లు అన్నారు. విలీన మున్సిపాలిటీలలో ఉన్నటువంటి నిధులను వెంటనే ఫ్రీజింగ్ చేసి సదరు కాంట్రాక్టర్లకు క్రమ పద్ధతిలో బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్లు ప్రభుత్వమును ఉన్నతాధికారులను కోరారు.

### వెంటనే అకౌంట్లను ఆపేయండి

నగర శివారులో ఉన్న 27 మున్సిపాలిటీలలో భారీగా అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి పాత తేదీలు వేసి చెక్కులు మంజూరు చేస్తున్నారు కాబట్టి వెంటనే వాటికి సంబంధించిన అకౌంట్లను ఆపివేయాలని కొంతమంది కాంట్రాక్టర్లు కోరుతున్నారు ఇదే అతనుగా అధికారులు భారీగా లంచాలు తీసుకొని అక్రమ మార్గంలో కొంతమంది కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తున్నారని కాబట్టి రేవంత్ సర్కార్ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి అకౌంట్లను ఫ్రీజ్ చేయాలని కోరుతున్నారు.

# సీజ్ చేశారు, లంచాలు తీసుకోని వదిలేసారా.?






ముషీరాబాద్ దయారా మార్కెట్ వద్ద సీజ్ చేసిన భవనం లో జరుగుతున్న నిర్మాణ పనులు

- సీజ్ చేసిన భవనం ప్రారంభానికి సిద్ధమవుతున్న వైనం - డిప్యూటీ కమిషనర్, ఏసిపి వాటా ఎంత.?
- భవనాల సీస్ పేరుతో ప్రభుత్వ నిధులను దోచుకు తింటున్న అధికారులు
- సీజ్ పేరుతో జిహెచ్ఎంసి పరిధిలో డిప్యూటీ కమిషనర్లకు, ఏసీపీలకు, సెక్షన్ ఆఫీసర్లకు కాసులపంట
- మున్సిపల్ శాఖ ఉన్నత అధికారులు నిద్రపోతున్నారా.? - సికింద్రాబాద్ జోన్ జోనల్ కమిషనర్ నిర్లక్ష్యమే అవినీతికి కారణమా.?
- ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో రాజ్యమేలుతున్న అవినీతి అక్రమాలు





**ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ నియమనిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవలసిన అధికారులు లంచాలకు అమ్ముడుపోయి అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారని ముషీరాబాద్ సర్కిల్ అధికారులపై స్థానికులు ఆరోపిస్తున్నారు. కనీస నియమనిబంధనలు అమలుపరచడంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి పూర్తిగా విఫలం చెందారని ఇక్కడ డబ్బుకు లోకం దాసోహం అన్న చందాసంగ అధికారుల తీరు మారడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీజ్ చేసిన భవనాన్ని తిరిగి అక్రమ నిర్మాణదారుడు నిర్మాణ పనులు పూర్తి చేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో ఇంత భారీగా అవినీతి అక్రమాలు జరుగుతుంటే జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ ప్రభుత్వ పాలకులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. అసలు ప్రభుత్వం నడుస్తోందా.? అవినీతి ఆక్రమాలపై చర్యలు తీసుకుంటుందా.? లేక నిమ్మకు నీరు ఎత్తనట్లు నిద్రపోతుందా.? అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. సీజ్ చేసిన భవనం వెనక ఓ భారీ ఆర్థిక లావాదేవీ జరిగిందని లక్షలలో అధికారులకు మామూళ్లు అందాయని అందుకోసమే సీజ్ చేసిన భావన నిర్మాణదారుడు యధావిధిగా నిర్మాణ పనులు చేస్తూ ఓపెనింగ్ కు లంచాలు ఇచ్చిన అధికారులనే ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తే బాగుంటుందని స్థానికులు విమర్శిస్తున్నారు.

### సీజ్ చేసిన అధికారులకు ఇప్పుడు మౌనం ఎందుకో.?

సాక్షాత్ డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు, ఏసీపి దేవేందర్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది వచ్చి దయారా మార్కెట్ వద్ద పక్కింటి నెంబర్ 1-7-540 భారీ అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేశారు. ఇంతవరకు సీన్ బాగానే ఉంది తర్వాత అంతా లోలోపల జరిగిపోయిందా.?

ఏ అధికారికి ఎంత కావాలో అంత ముట్టిందంట అందుకోసమే సీజ్ చేసిన భవన పనులు పూర్తి చేసి రంగులు వేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నారు. ఇదంతా అధికారుల పుణ్యమే కానీ ప్రభుత్వానికి మాత్రం పెద్ద టోకరు ఇస్తున్నారు నిధులు మింగేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతున్న అధికారులపై ఉన్నతాధికారలు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరు ఎత్తనట్లు ఉంటున్నారు. అందుకోసమే కింది స్థాయిలో ఉన్న అధికారులు, సిబ్బంది కోట్లకు పడగలెత్తుతున్నారు అది కూడా అవినీతి సొమ్ముతో. ప్రభుత్వాన్ని నిలువెత్తు మోసం చేస్తూన్న పాలకులు మాత్రం మొద్దు నిద్ర వినడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. మరి ఇప్పటికైనా దీనిపై సికింద్రాబాద్ జోన్ జోనల్ కమిషనర్ రవి కిరణ్, జిహెచ్ఎంసి కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588